ముంబైకి మూడో విజయం..!

వాంఖడే పరుగుల వరదతో.. సిక్సర్ల మోతతో దద్దరిల్లింది. కానీ, ఈసారి ముంబై ఇండియన్స్ ప్రత్యర్థికి అవకాశమివ్వలేదు. గత మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లకు దాసోహమైన చోటే సగర్వంగా జట్టును గెలిపించారు. నికోలస్ పూరన్(63) విధ్వంసంతో లక్నో 229ని లక్ష్యంగా నిర్దేశించగా రోహిత్ శర్మ(84), రికెల్టన్(83)లు తమ తడాఖా చూపిస్తూ శతక భాగస్వామ్యంతో చెలరేగారు. కసికొద్ది ఆడిన ఇద్దరూ సగం ఓవర్లలోనే మ్యాచ్ గమనాన్ని మార్చేశారు. నమర్ ధిర్ (23 నాటౌట్) లాంఛనం పూర్తి చేసి ముంబైకి మూడో విజయం కట్టబెట్టాడు.పంతొమ్మిదో సీజన్‌లో పేలవమైన ఆటతో అట్టడుగున నిలిచిన ముంబై, లక్నో మ్యాచ్‌లో.. ముంబై జయభేరి మోగించింది. తొలుత బౌలర్లు ధారాళంగా పరుగులు సమర్పించుకున్న ఇంపాక్ట్ సబ్ రోహిత్ శర్మ(84), రికెల్టన్(83) వీరబాదుడుతో సగం ఓవర్లకే లక్ష్యాన్ని కరిగించేశారు. ఈ ఇద్దరూ పోటీపడి బౌండరీలు బాదగా.. లక్నో బౌలర్లు, ఫీల్డర్లు కుదేలయ్యారు. రికెల్టన్, రోహిత్ దూకుడుతో వడివడిగా గెలుపు దిశగా సాగింది ముంబై.

నిజామాబాద్
మంగళవారం
05.05.2026

సంపుటి : 16 సంచిక: 219
పేజీలు: 7 వెల: రూ.5

ఎడిటర్ : సిరిగాద ప్రసాద్

చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాలలో

రక్షణ చర్యలు తీసుకోవాలి

యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

చట్టం రామకృష్ణాపూర్ (మంచిర్యాల కలెక్టరేట్):

యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమల శాఖామంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, క్రీడా యువజన సేవల శాఖామంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి, గిరిజన, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అకాల వర్షాల దృష్ట్యా ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాలలో రక్షణ చర్యలు తీసుకోవాలని, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. రైతులు తమ ధాన్యం కుప్పలను ఎత్తు ప్రదేశాలలో ఉండేలా చూడడంతో పాటు గాలి తీవ్రతకు టార్పాలిన్ కవర్లు ఎగిరిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, నీడ, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, తేమ, ప్యాడి క్లీనర్ యంత్రాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. వాతావరణ శాఖ అధికారులు వర్ష సూచనలు ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేసి అప్రమత్తమయ్యేలా కృషి చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించాలని, ధాన్యం కొనుగోలు, రవాణా ప్రక్రియలలో జాప్యం జరగకుండా చూసుకోవాలని తెలిపారు. ధాన్యం తరలింపులో హమాలీలు, వాహనాల కొరత లేకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని, గ్రామస్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు తను పరిధిలోని ప్రతి కొనుగోలు కేంద్రాన్ని పర్యవేక్షించాలని, మే మాసాంతానికి కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించే లా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి ప్రభుత్వ నిర్ణీత మద్దతు ధరతో నిబంధనల ప్రకారం దాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన త్రాగునీరు, నీడ, తేమ, ప్యాడి క్లీనర్ యంత్రాలను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి అవసరం మేరకు టార్పాలిన్ కవర్లు, గోనె సంచులు అందించడం జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా సహకార అధికారి సత్యనారాయణ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇండిగో విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్.!

- అరగంటలోనే తిరిగి ల్యాండ్ చేసిన పైలట్లు
- సాంకేతిక లోపంతో అత్యవసర నిర్ణయం
- ప్రయాణికులంతా సురక్షితం

చట్టం, స్టేట్ బ్యూరో:

హైదరాబాద్‌లోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇండిగో విమానం అత్యవసరంగా ల్యాండింగ్ అయ్యింది. విమానం టేకాఫ్ అయిన కేవలం అరగంట వ్యవధిలోనే పైలట్లు సాంకేతిక లోపాన్ని గుర్తించారు. దీంతో ఏమాత్రం రిస్క్ తీసుకోకుండా వెంటనే అప్రమత్తమై, విమానాన్ని తిరిగి విమానాశ్రయానికి మళ్లించి సేఫ్‌గా ల్యాండ్ చేశారు. ఈ ఘటన జరిగిన సమయంలో విమానంలో ఉన్న ప్రయాణికులంతా సురక్షితంగా ఉన్నారని ఎయిర్‌పోర్ట్ అధికారులు ధృవీకరించారు. సాంకేతిక లోపం వల్లే విమానాన్ని ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయాల్సి వచ్చిందని ప్రాథమికంగా నిర్ధారించారు. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై అధికారులు దృష్టి సారించారు.

దళపతి టూ సీఎం..

విజయ్ ప్రస్థానం

పార్టీ పెట్టిన రెండేళ్లకే డీఎంకే, అన్నాడీఎంకేలను ఓడించి ప్రభంజనం

అగ్ర హీరోగా ఎదిగి, 2024లో 'తమిళగ వెట్రి కజగం' స్థాపన

అతి తక్కువ కాలంలోనే 1.5 కోట్ల మంది సభ్యులతో తిరుగులేని శక్తి

ప్రమాదాలు, విమర్శలు ఎదురైనా పడిలేచిన కెరటంలా ముందడుగు

దశాబ్దాల తమిళ రాజకీయ సంప్రదాయాన్ని మార్చి ప్రజా మద్దతు కూడగట్టారు

ఇతర పార్టీల మద్దతుతో తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారానికి సిద్ధం.

చట్టం, స్టేట్ బ్యూరో:

ముఖ్యంగా యువతలో ఆయనకు ఉన్న ఆదరణ రాజకీయాల్లోకి రావడానికి గట్టి పునాదిగా మారింది. సినిమా రంగంలో విజయ్ ప్రయాణం 1984లో తన తండ్రి దర్శకత్వం వహించిన వెట్రి చిత్రంతో బాలనటుడిగా ప్రారంభమైంది. ఆ తర్వాత 1992లో నాళైయ తీర్పు చిత్రం ద్వారా కథానాయకుడిగా పరిచయమైనా తొలి ప్రయత్నంలో వాణిజ్యపరంగా ఆశించిన ఫలితం దక్కలేదు. రసిగన్, దేవా వంటి సినిమాలతో తన ప్రతిభను చాటుకుంటూ వచ్చిన ఆయన వరుస విజయాలతో కోలీవుడ్ బాక్సాఫీస్ వద్ద రికార్డులను తిరగరాశారు. అభిమానులు ఆయనను ప్రేమగా దళపతి అని పిలుచుకోవడం వెనుక ఆయనలోని నాయకత్వ లక్షణాలు స్పష్టంగా కనిపిస్తాయి. గతంలో తమిళనాడును పాలించిన ఎంజీ రామచంద్రన్, జయలలిత తరహాలోనే విజయ్ సైతం తన సినీ పాపులారిటీని ప్రజాసేవకు మళ్లించాలని నిర్ణయించుకున్నారు. సర్కార్ వంటి చిత్రాల ద్వారా సమాజంలోని లోపాలను ఎండగడుతూ రాజకీయాల్లోకి వస్తాననే సంకేతాలను ఆయన ముందుగానే ఇచ్చారు. ఈ క్రమంలోనే 2024 ఫిబ్రవరి 2న తమిళగ వెట్రి కజగం పార్టీని స్థాపించి అధికారికంగా రాజకీయాల్లోకి ప్రవేశించారు. అభిమానుల సామాజిక సేవా సంస్థ అయిన విజయ్ మక్కల్ ఇయక్కం ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో బలమైన ముద్ర వేశారు. టీవీకే రాజకీయ ప్రస్థానంలో 2025 ఒక పరీక్షా కాలంగా నిలిచింది. ఆ ఏడాది నిర్వహించిన భారీ బహిరంగ సభలో దురదృష్టవశాత్తూ జరిగిన తొక్కిసలాటలో 41 మంది ప్రాణాలు కోల్పోగా 80 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై రాజకీయ ప్రత్యర్థుల నుంచి తీవ్ర విమర్శలు వచ్చాయి. విజయ్ రాజకీయ భవిష్యత్తు ముగిసిపోయిందని విశ్లేషకులు భావించినా ఆయన ఎంతో మనోధైర్యంతో ముందుకు సాగారు. బాధితులకు అండగా నిలుస్తూ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపుతూ పడి లేచిన కెరటంలా తన లక్ష్యం దిశగా పయనించారు. ఎన్నికల అఫిడవిట్ ప్రకారం విజయ్ ఆస్తి విలువ సుమారు 603 కోట్ల రూపాయల నుంచి 625 కోట్ల రూపాయల వరకు ఉంటుందని అంచనా. కేవలం సంపద మాత్రమే కాకుండా ఆయనకు ఉన్న ప్రజాబలమే ఆయనను రాజకీయాల్లో తిరుగులేని శక్తిగా మార్చింది. పార్టీని స్థాపించిన తక్కువ కాలంలోనే తమిళనాడు రాజకీయాల్లో డీఎంకే, అన్నాడీఎంకేలకు ప్రత్యామ్నాయంగా మూడో శక్తిని నిర్మించగలిగారు. 2025 సంవత్సరం ఆఖరు నాటికి టీవీకే సభ్యత్వం ఏకంగా 15 మిలియన్ల మార్కును దాటడం ఆయన ప్రభంజనానికి నిదర్శనం.

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి త్రిముఖ పోరు ఉత్కంఠ రేకెత్తించింది. దశాబ్దాలుగా అధికారాన్ని పంచుకుంటున్న ప్రధాన పార్టీలైన డీఎంకే, అన్నాడీఎంకేలను ఢీకొని విజయ్ పార్టీ అద్భుతమైన విజయాన్ని నమోదు చేసింది. సామాజిక మార్పు కోరుకునే యువ ఓటర్లు టీవీకే సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై భారీగా ఓట్లేశారు. మార్పు కోరుకున్న తమిళ ప్రజల తీర్పుతో రాజకీయ సమీకరణలు ఒక్కసారిగా తలకిందులయ్యాయి. క్షేత్రస్థాయిలో టీవీకే బలమైన ఓటు బ్యాంకును సృష్టించుకోవడంలో విజయ్ వ్యూహాలు ఫలించాయి. విజయ్ పార్టీ ప్రవేశం కేవలం ఎన్నికలకే పరిమితం కాకుండా వినూత్న ప్రచార శైలితో సాగింది. నియోజకవర్గాల వారీగా పర్యటిస్తూ సామాన్యుల సమస్యలను స్వయంగా తెలుసుకోవడం ద్వారా ప్రజలకు చేరువయ్యారు. సినిమా తెరపై కనిపించే దళపతి కాకుండా తమ కష్టాలను వినే సోదరుడిగా ప్రజలు ఆయనను చూశారు. పార్టీ ప్రకటించిన ప్రణాళికలు, అభివృద్ధి మ్యానిఫెస్టో సామాన్య మధ్యతరగతి వర్గాలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సమ్మకమే నేడు ఆయనను ముఖ్యమంత్రి పీఠం వైపు నడిపిస్తోంది.

తమిళ రాజకీయాల్లో ఇన్నాళ్లు సాగిన వారసత్వ, కుటుంబ రాజకీయాలకు చరమగీతం పాడుతూ విజయ్ ఒక కొత్త ఒరవడిని సృష్టించారు. ఇతర చిన్నా చితకా పార్టీలతో పొత్తులు కుదుర్చుకుని స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. కేవలం గ్లామర్ తోనే రాజకీయం సాధ్యం కాదని భావించినా విజయ్ తన పట్టుదలతో ఆ వాదనలను పటాపంచలు చేశారు. ఒక నటుడి నుంచి ప్రజాప్రతినిధిగా ఆయన మారిన తీరు వర్తమాన రాజకీయాల్లో ఒక స్ఫూర్తిదాయక అధ్యాయంగా నిలుస్తుంది. రాజకీయ సభల్లో జరిగిన ప్రమాదాల నుంచి గుణపాఠాలు నేర్చుకుంటూ క్రమశిక్షణతో కూడిన రాజకీయాలను ఆయన ప్రోత్సహించారు. పార్టీ అంతర్గత నిర్మాణాన్ని పటిష్టం చేయడంలో విజయ్ కీలక పాత్ర పోషించారు. ఎన్నికల ఫలితాల తర్వాత కూడా వినమ్రంగా స్పందిస్తూ అందరి మద్దతు కోరడం ఆయన పరిపక్వతకు నిదర్శనం. తమిళనాడు సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేస్తూ పాలనలో పారదర్శకతకు పెద్దపీట వేస్తానని ఆయన వాగ్దానం చేశారు. ముఖ్యమంత్రిగా విజయ్ బాధ్యతలు చేపట్టనుండటంతో కోట్లాది మంది తమిళుల ఆశలు ఇప్పుడు ఆయనపైనే ఉన్నాయి. దశాబ్దాల ద్రవిడ రాజకీయాల ప్రస్థానంలో ఇదొక నూతన అరంభమని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. సినిమాల్లోనే కాకుండా నిజ జీవితంలో కూడా విజయ్ శక్తివంతమైన నాయకుడిగా నిరూపించుకున్నారు. ప్రజలు కట్టబెట్టిన ఈ భారీ విజయం ఆయన భుజస్కంధాలపై పెద్ద బాధ్యతనే ఉంచింది. టీవీకే విజయ్ సాగించే ఈ నవశకంలో తమిళనాడు ప్రగతి పథంలో పయనిస్తుందని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారు.

> **తమిళనాడు రాజకీయ యవనికపై కొత్త చరిత్ర ఆవిష్కృతమైంది. వెండితెరపై దళపతిగా లక్షలాది హృదయాలను కొల్లగొట్టిన విజయ్ ఇప్పుడు కోట్లాది మంది ప్రజల ఆశలకు ప్రతిరూపంగా నిలిచి సంచలనం సృష్టించారు. ద్రవిడ రాజకీయాల కంచుకోటను బద్దలు కొడుతూ తమిళగ వెట్రి కజగం (టీవీకే) పార్టీని స్థాపించిన రెండేళ్లకే అధికారాన్ని దక్కించుకోవడం భారత రాజకీయాల్లోనే ఒక అరుదైన ఘట్టంగా నిలిచిపోనుంది. ఇతర పార్టీల మద్దతుతో ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారానికి సిద్ధమవుతుండటంతో అగ్ర హీరోగా మొదలైన విజయ్ ప్రస్థానం ఇప్పుడు ప్రజా నాయకుడిగా అత్యున్నత శిఖరానికి చేరుకుంది. మద్రాసు గడ్డపై 1974 జూన్ 22న జన్మించిన విజయ్ బాల్యం నుంచే కళల పట్ల ఆసక్తి పెంచుకున్నారు. లోయోలా కళాశాలలో విజువల్ కమ్యూనికేషన్స్ విద్యను అభ్యసిస్తున్న తరుణంలోనే నటనపై మక్కువతో చదువును మధ్యలోనే వదిలివేశారు. సినీ దర్శకుడు చంద్రశేఖర్, గాయని శోభా చంద్రశేఖర్ దంపతుల వారసుడిగా చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన ఆయన అతి తక్కువ కాలంలోనే దక్షిణ భారత సినీ రంగంలో ధ్రువతారగా ఎదిగారు.**

తెలంగాణ కేబినెట్ బిగ్ డెసిషన్స్..!

- విద్యుత్ కేసులు సీబీఐకి అప్పగింపు
- భూముల ధరల సవరణకు గ్రీన్ సిగ్నల్
- మున్సిపల్ బకాయిలపై OTS అమలు
- రైతులకు అకాల వర్షా ల సహాయం

చట్టం, స్టేట్ బ్యూరో:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం పలు సంచలన నిర్ణయాలకు వేదికైంది. గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ కొనుగోళ్లు, భద్రాద్రి, యాదాద్రి థర్మల్ ప్లాంట్ల నిర్మాణంలో జరిగిన అక్రమాలపై నిష్పాక్షిక విచారణ కోసం ఈ కేసును కేంద్ర దర్యాప్తు సంస్థ (CBI)కు అప్పగించాలని కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. వీటితో పాటు రాష్ట్రవ్యాప్తంగా భూముల మార్కెట్ విలువల సవరణ, మున్సిపల్ పన్నుల బకాయిలపై వన్ టైమ్ సెటిల్మెంట్ (OTS), రైతులకు అకాల వర్షాల సహాయం ఇంకా ఐటీఐలను స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావడం వంటి కీలక అంశాలకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది.

1.విద్యుత్ కొనుగోలు, భద్రాద్రి, యాదాద్రి థర్మల్ ప్రాజెక్టులలో జరిగిన అక్రమాలపై విచారణకు సంబంధించిన కమిషన్ నివేదికను కేంద్ర దర్యాప్తు సంస్థ (CBI)కు అప్పగించేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విద్యుత్తు కొనుగోళ్లతో పాటు భద్రాద్రి, యాదాద్రి విద్యుత్తు ప్లాంట్లలో జరిగిన అవకతవకలు, అక్రమాలపై ప్రభుత్వం విచారణ కమిషన్ను ఏర్పాటు చేసింది. 2024 మార్చి 14వ తేదీన కమిషన్స్ ఆఫ్ ఇన్క్వైరీ చట్టం ప్రకారం రిటైర్డ్ జస్టిస్ ఎల్. నరసింహా రెడ్డి అధ్యక్షతన కమిషన్ ఏర్పాటు చేసింది. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు 2024 జులైలో ఆయన విచారణ నుంచి తప్పుకోవటంతో జస్టిస్ మదన్ బి. లోకూర్‌ను కమిషన్‌గా నియమించారు.

2. రాష్ట్రంలో భూముల ధరలను సవరించాలని, కొన్ని ప్రాంతాల్లో వాస్తవ ధరలతో పోలిస్తే భారీగా హెచ్చుతగ్గులున్న భూముల ధరలను క్రమబద్ధీకరించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. మార్కెట్ విలువల రేషనలైజేషన్ చేయడానికి రిజిస్ట్రేషన్ శాఖకు అనుమతి ఇవ్వడం జరిగింది. ఈనెల చివరి వారంలో సవరించిన విలువలు అమల్లోకి వస్తాయి.

వివిధ ప్రాజెక్టులు, అభివృద్ధి పనులు, రోడ్ల విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితులు ఇప్పుడు ప్రభుత్వం చెల్లించే పరిహారం రేట్లపై అసంతృప్తితో ఉన్నారు. ధర పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తులు అందిస్తున్నారు. దీంతో పాటు వాస్తవంగా మార్కెట్ లో ఉన్న ధరలతో పోలిస్తే ప్రభుత్వం నిర్ణయించిన భూముల ధరలు భారీగా వ్యత్యాసమున్నాయి. అందుకు శాస్త్రీయ పద్ధతి అనుసరించి ఈ ధరలను సవరించేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జిల్లాల్లో ఉండే మార్కెట్ విలువల రివిజన్ కమిటీలు అన్ని విషయాలను దృష్టిలో పెట్టుకుని విలువలను సవరిస్తుంది.

3. హిల్ట్ పాలసీలో దరఖాస్తు చేసుకునే వారికి కూడా ఒక అవకాశం ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. భూముల ధరలు పెరిగేలోపు దరఖాస్తు చేసుకున్న వారికి ముందుగా పది శాతం చెల్లించే వెసులుబాటు ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. వారికి ఇప్పుడున్న భూముల ధరలే వర్తిస్తాయి. మిగతా 90 శాతం 90 రోజుల్లో చెల్లించాల్సి ఉంటుంది.

4. నిన్న అకాల వర్షాలతో వివిధ జిల్లాల్లో పంటలు, పంట ఉత్పత్తులకు నష్టం వాటిల్లినట్లు సమాచారం అందింది. వెంటనే ఆయా జిల్లాల ఇంచార్జి మంత్రులు బాధ్యత తీసుకుని వివరాలు తెప్పించుకుని రైతులను ఆదుకునే చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు.

5. నల్గొండరంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల సంఘాన్ని నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ బోర్డుకు అప్పగించే ఎంవోయూకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో నల్గొండ రంగారెడ్డి మిల్క్ ప్రొడ్యూసర్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ (NARMAC) కు సంబంధించిన పాలు, పాల ఉత్పత్తులకు సంబంధించి డైరీ ప్లాంట్ నిర్వహణ, ప్రాసెసింగ్, మార్కెటింగ్ ఎన్డీడీబీ నిర్వహిస్తుంది.

6. తెలంగాణలో 9 జిల్లాల్లో 33/11 కేవీ సబ్‌స్టేషన్ల వద్ద సోలార్ పవర్ జనరేషన్ ప్లాంట్ల ఏర్పాటుకు కేబినేట్ ఆమోదం తెలిపింది. పైలెట్ పద్ధతిన 18 చోట్ల ఈ సోలార్ జనరేషన్ ప్లాంట్లను ఏర్పాటు చేయనుంది. దాదాపు రూ.66.50 కోట్లతో 19 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టులను అమలు చేసేందుకు ఆమోదం తెలిపింది.

7. క్యూర్ పరిధిలోని గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్లలో పెండింగ్ లో ఉన్న వివిధ ప్రభుత్వ కార్యాలయాలు పన్నులను క్లియర్ చేరుకునేందుకు వన్ టైమ్ సెటిల్ మెంట్ (OTS) వెసులుబాటు కల్పించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దాదాపు రూ. 5864 కోట్ల బకాయిలున్నాయి.

కేరళలో యూడీఎఫ్ ఘనవిజయం

- కేరళలో యూడీఎఫ్ ఘన విజయం.. కాంగ్రెస్ హర్షం
- తెలంగాణ మోడల్ పాలన ప్రభావం: మహేష్ గౌడ్
- కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం
- విజయ్‌కు అభినందనలు..
- ఇండియా కూటమి సమీక్ష త్వరలో

చట్టం, స్టేట్ బ్యూరో:

కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూనైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (UDF) భారీ విజయం సాధించడం పట్ల తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (TPCC) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ విజయం కేరళ రాజకీయాల్లో ఒక చరిత్రాత్మక ఘట్టమని ఆయన కొనియాడారు. కేరళలో కాంగ్రెస్ కూటమి గెలుపు వెనుక తెలంగాణ కాంగ్రెస్ నేతల కృషి ఎంతో ఉందని మహేష్ కుమార్ గౌడ్ అభిప్రాయపడ్డారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్రానికి చెందిన పలువురు మంత్రులు, కీలక నేతలు కేరళలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారని గుర్తు చేశారు. తెలంగాణలో అమలవుతున్న ప్రజా పాలనను చూసి ఓట్లు వేయాలని తాము కోరామని, ఆ ప్రభావం కేరళ ఓటర్లపై స్పష్టంగా కనిపించిందని ఆయన విశ్లేషించారు. కేరళలో వచ్చిన ఈ ఫలితాలు తెలంగాణ కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త నమ్మకాన్ని నింపాయని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ విజయం తమ పార్టీకి మరింత బలాన్ని ఇచ్చిందని, రాబోయే రోజుల్లో తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామన్న ధీమా పెరిగిందని వెల్లడించారు. పొరుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పుంజుకోవడం పార్టీ భవిష్యత్తుకు శుభసూచకమని ఆయన పేర్కొన్నారు. ఇదే క్రమంలో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుచుకుని సంచలనం సృష్టించిన టీవీకే (TVK) అధినేత విజయ్‌కు మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇక తాజాగా జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై 'ఇండియా' (INDIA) కూటమి త్వరలోనే సమీక్ష నిర్వహించబోతోందని ఆయన చెప్పారు. ఈ ఫలితాలను విశ్లేషించుకుని, కూటమిని దేశవ్యాప్తంగా మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

పశ్చిమ బెంగాల్ ప్రజలు మార్పు కోరుకున్నారు

- అరాచక పాలనకు ముగింపు పలికారు..
- మూడు రాష్ట్రాల్లో బీజేపీ సత్తా..
- సంబరాల్లో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ..

చట్టం ఇందూరు : పశ్చిమ బెంగాల్ ప్రజలు మార్పు కోరుకున్నారని, మమతా బెనర్జీ అరాచక పాలన నుంచి విముక్తి పొందేందుకు బీజేపీ ని గెలిపించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. దేశంలోని మూడు రాష్ట్రాల్లో బీజేపీ గెలిచిన నేపథ్యంలో సోమవారం నగరంలోని నిఖిల్ సాయి చౌరస్తా వద్ద సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బెంగాల్ లో బీజేపీ చరిత్ర సృష్టించిందన్నారు. ఊహించిన దానికంటే భారీ సీట్లు కైవసం చేసుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందని పేర్కొన్నారు. ఈ ఎన్నికల ద్వారా ప్రజలు అభివృద్ధిని, పారదర్శకతను, భద్రతను కోరుకుంటున్నారని మరోసారి నిరూపించారన్నారు. ప్రధానంగా బెంగాల్ ప్రజలు భయం, అవినీతి, అశాంతి పై తిరుగుబాటు చేశారని స్పష్టం చేశారు. మోదీ సారధ్యంలో ప్రజల విశ్వాసాన్ని బెంగాల్ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని తెలిపారు. ఈ తీర్పుతో దేశ రాజకీయాలకు కొత్త దిశను చూపుతోందని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలోనూ మార్పు ఖాయమని స్పష్టం చేశారు. ప్రస్తుత ఫలితాలు చూస్తే ఇది కేవలం ఓటింగ్ కాదని..ప్రజల ఆలోచన విధానం మారుతుందనే సంకేతమన్నారు. ఇక కాంగ్రెస్ మూడు రాష్ట్రాల్లోనూ ఉనికి కోల్పోయిందని తెలిపారు. అస్సాంలో మరోసారి బీజేపీ కి ప్రజలు పట్టం కట్టారన్నారు. అభివృద్ధి దిశగా ప్రభుత్వాన్ని నడిపిస్తుండటంతో మళ్లీ ఆశీర్వదించారన్నారు. పుదుచ్చేరిలోనూ బిజెపి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారన్నారు. అనంతరం టపాసులు పేలుస్తూ.. మిఠాయిలు పంచుతూ సంబరాలు జరిపారు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, ఫ్లోర్ లీడర్ ప్రమోద్, బిజెపి కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరంతో 200 మందికి సేవలు

చట్టం కొడిపల్లి : కొడిపల్లి మండల పరిధిలోని ధర్మసాగర్ గ్రామంలో యతిన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అనుభవజ్ఞులైన వైద్యుల బృందం అష్రాఫ్, శివరాం గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 200 మందికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ శివానంద్ రెడ్డి, ట్రస్ట్ నిర్వాహకుడు మెగావత్ రవిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు మాట్లాడుతూ, పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దగ్గరగా చూసిన కారణంగా వారికి సహాయం చేయాలనే లక్ష్యంతో యతిన్ ట్రస్ట్‌ను స్థాపించామని తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా ఈ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్యం, నిరుపేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సహాయం అందిస్తూ ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా సేవ చేస్తున్నామని చెప్పారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ఎల్లప్పుడూ ట్రస్ట్ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అశోక్, గ్రామ పెద్దలు సత్యనారాయణ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు దిలీప్, నర్సింలు, శ్రీనివాస్, అనిల్, గణేష్, క్రాంతి కుమార్, చరణ్, మల్లికార్జున్, సుధాకర్, నందిని, మౌనికతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీ గౌరీ సహిత నీలకంఠేశ్వర స్వామి ఆలయ 35వ వార్షికోత్సవం

చట్టం సిద్దిపేట ప్రతినిధి : సిద్దిపేట పట్టణంలో నిశ్రీ గౌరీ సహిత నీలకంఠేశ్వర స్వామి ఆలయ 35వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించే తల పెట్టామని నీలకంఠ సమాజం అధ్యక్షులు గుండ్ల యోగేశ్వర్ తెలిపారు. ఈనెల ఆరవ తేదీ నుండి జరగనున్న శ్రీ గౌరీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవ కరపత్రికను ఆలయంలో కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల ఆరవ తేదీ బుధవారం నుండి 8వ తేదీ శుక్రవారం వరకు వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మొదటి రోజున సుప్రభాత సేవ, గణపతి పూజ, ధ్వజారోహణం, రెండవ రోజున గౌరీ సహిత నీలకంఠేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం, అన్న ప్రసాద వితరణ, చివరి రోజున రథోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అలాగే ఏడవ తేదీన ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కుల సాధించిన నీలకట్ట సమాజా విద్యార్థులకు మాజీ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా పురస్కారం అందిస్తామని. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనే విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సురేష్, రమేష్, కడవెరుగు రాజు పలువురు పాల్గొన్నారు.

బాలసాహితీ మిత్ర అవార్డును అందుకున్న ఉండ్రాళ్ళ రాజేశం

చట్టం సిద్దిపేట ప్రతినిధి : తెలంగాణ సారస్వత పరిషత్ హైదరాబాద్ వారు నిర్వహించిన జాతీయ బాలసాహిత్య సమ్మేళనంలో సిద్దిపేటకు చెందిన బాలసాహితీవేత్త ఉండ్రాళ్ళ రాజేశంకు బాలసాహితీ మిత్ర అవార్డుతో పాటుగా జ్ఞాపిక, ఐదువేల రూపాయల నగదును పూర్వ ప్రభుత్వ సలహాదారులు కె.వి రమణ, పద్మభూషన్ డాక్టర్ వరప్రసాదరెడ్డి, ఎల్లూరి శివారెడ్డి, జె.చెన్నయ్య, పత్తిపాక మోహన్, గరిపల్లి అశోక్ చేతుల మీదుగా అందుకున్నారు. బాలసాహిత్యంలో విశేష కృషి చేస్తూ, బాలలచే రచనలు చేయిస్తూ, రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన ఉండ్రాళ్ళ రాజేశం భవిష్యత్ లో మరింతగా బాలసాహిత్యకృషి జరుపాలని సిద్దిపేట కవులు అభినందనలు తెలిపారు.

చీకోడ్‌లో ఉపాధి హామీ పనుల పరిశీలన

చట్టం ముస్తాబాద్: ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సోమవారం ఎంపీడీఓ లచ్చాలు పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బొమ్మెన అంజనేయులు, ఉపసర్పంచ్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. వేసవి వేడిని దృష్టిలో ఉంచుకొని కూలీలు ఉదయం ఏడు గంటలకే పనికి హాజరై, అప్పగించిన పనిని త్వరగా పూర్తి చేసుకొని వెళ్లాలని ఎంపీడీఓ సూచించారు. పనిస్థలంలో కూలీలకు తాగునీరు, ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కూలీలకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

జిడిఆర్ ట్రస్ట్ పురస్కారానికి దరఖాస్తు చేసుకోండి

చట్టం, భైంసా : ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులు భైంసా జిడిఆర్ ట్రస్ట్ పురస్కారానికి ఈనెల 30 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్, అనిల్ కుమార్ జాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ముధోల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేసి, అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వాటిలో నుంచి అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ నగతు బహుమతులు అందజేస్తామని ఆయన తెలిపారు. ఇతర వివరాలకు ట్రస్ట్ విద్యాశాఖ కార్యదర్శి జాదవ్ పుండలిక్ రావు పాటిల్, ను సెల్ నంబర్ 9441333315 ను సంప్రదించాలని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు తప్పనిసరిగా పదవ తరగతి జిరాక్స్ మెమోను అందించాలని ఆయన తెలిపారు.

పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ఘన విజయం

బోధన్ అంబేద్కర్ చౌరస్తాలో ఘన సంబరాలు

చట్టం, బోధన్ : బెంగాల్ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సాధించిన విజయాన్ని పురస్కరించుకుని బోధన్ పట్టణంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా ఈ వేడుకలకు కేంద్రబిందువుగా మారింది. పట్టణ అధ్యక్షుడు పసులోటి గోపి కిషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బ్యాండ్ బాజాలతో ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించడంతో పాటు పటాకులు పేల్చి, స్వీట్లు పంచుతూ ఆనందాన్ని పంచుకున్నారు. బీజేపీ జెండాలు ఎగురవేస్తూ, నినాదాలతో ప్రాంతమంతా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతు దేశవ్యాప్తంగా బీజేపీకి పెరుగుతున్న ప్రజాదరణకు పశ్చిమ బెంగాల్ విజయం నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజాసేవే పార్టీ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు నాయకులు, యువకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని విజయోత్సవాన్ని విజయవంతం చేశారు. పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజలకు చేరువ చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

సాహిత్య తెలుగు మహాసభలకు కన్వీనర్ గా బైంసా కవి నియామకం

చట్టం, భైంసా : ఏడవ ప్రపంచ సాహిత్య తెలుగు మహాసభలకు బైంసా కవి జాదవ్ పుండలిక్ రావు పాటిల్, కన్వీనర్ గా నియమితులయ్యారు. గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరంలో జూన్ 6 ,7న జరిగే ఈ మహాసభలకు ఆయన కన్వీనర్ గా నియమితులయ్యారు. అంతర్జాతీయ సాహిత్య, సంస్కృతిక సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో జరిగే ఈ సభలకు ఆయన సమన్వయకర్తగా నియమితులైనట్లు జాతీయ అధ్యక్షురాలు జి.ఈశ్వరి భూషణం నియామక పత్రం పంపించారు. తెలుగు భాషా వికాసానికి జాదవ్ పుండలిక్ రావు పాటిల్ చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ నియామక పత్రం పంపించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కవులు గంగుల చిన్నన్న, బసవరాజు, పి. శ్రీనివాస్ గౌడ్, కడారి దశరథ్, కొందూరి పోతన, జాగిరి యాదగిరి, జి డి .ఆర్, ట్రస్ట్ చైర్మన్ డాక్టర్, అనిల్ కుమార్ జాదవ్, తదితరులు ఆయనను అభినందించారు.

పదవ తరగతి పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మానం

చట్టం రెంజల్ : రెంజల్ మండల కేంద్రం మోడల్ స్కూల్ ఆవరణలో సోమవారం మండల పరిధిలోని వివిధ పాఠశాలలో విద్యాభ్యాసం అవలంబించుకొని విద్యార్థిని, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో తమ తమ పాఠశాలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలో ఉత్తమ మార్కులతో ప్రతిభ కనబరిచిన ఆణిముత్యాలను ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యుల ఆహ్వానం మేరకు మండల తహసిల్దార్ శ్రవణ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి మండల పరిధిలోని వివిధ పాఠశాలల టాపర్లను శాలువలతో మన సన్మాన కార్యక్రమం చేపట్టి విద్యార్థినీ, విద్యార్థులకు అభినందించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ వివిధ పాఠశాలలో ఉత్తమ మార్కులు సాధించి పాఠశాల, గ్రామాలకు పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టడం గర్వకారణమని గుర్తు చేశారు. విద్యార్థిని, విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించుకునేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. విద్యార్థిని, విద్యార్థులు అమూల్యమైన సమయాన్ని వృధా చేసుకోకుండా పొదటి తత్వంతో, కష్టపడి చదివి ఇలాంటి మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచి తన లక్ష్యాన్ని చేరుకోవడానికి దోహదపడుతుందని గుర్తు చేశారు. పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను రాబోయే సంవత్సరానికి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులు మండల, జిల్లా టాపర్లుగా నిలిచే విధంగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి ప్రోత్సహిస్తున్న ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నల్ల నవీన్, ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సలహాదారులు కంఠం బాలకృష్ణ, అధ్యక్షులు మైని సంతోష్, జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్, నీలం సాయికుమార్, ఆర్మూర్ నవీన్, చంద్రశేఖర్, గంగాధర్, సాయికృష్ణ, మోహన్, తదితరులు ఉన్నారు.

ఆస్తమా నియంత్రణలో ప్రజల అవగాహన కీలకం: డా. ప్రశాంత్



చట్టం నిజామాబాద్, : ప్రపంచ ఆస్తమా దినోత్సవం సందర్భంగా Medicover Hospitals లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పల్మనాలజిస్ట్ డా. ప్రశాంత్ ఆస్తమా వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ఆస్తమా అనేది శ్వాసనాళాలను ప్రభావితం చేసే దీర్ఘకాలిక వ్యాధి అని, దీని వల్ల దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతిలో బిగుతు వంటి లక్షణాలు కనిపిస్తాయని వివరించారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు మరియు అలర్జీ సమస్యలతో బాధపడుతున్న వారు ఈ వ్యాధికి ఎక్కువగా గురవుతారని చెప్పారు. ఆస్తమాను పూర్తిగా నయం చేయడం సాధ్యం కాకపోయినా, సరైన చికిత్స, ఇన్హేలర్ వినియోగం మరియు వైద్యుల సూచనలు పాటించడం ద్వారా నియంత్రణలో ఉంచవచ్చని తెలిపారు. దుమ్ము, పొగ, వాయు కాలుష్యం వంటి కారకాలను దూరంగా ఉంచుకోవడం అవసరమని సూచించారు. ప్రతి సంవత్సరం మే నెలలో మొదటి మంగళవారం ప్రపంచ ఆస్తమా దినోత్సవంగా నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి, శ్వాస సంబంధిత సమస్యలు ఉంటే ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని డా. ప్రశాంత్ కోరారు.

హరీష్ రావు అండతోనే వడ్ల కొనుగోళ్లు ప్రారంభం – కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ ఆగ్రహం

చట్టం సిద్దిపేట ప్రతినిధి : తెలంగాణ రైతులకు హరీష్ రావు అండగా నిలుస్తున్నందువల్లే వడ్ల కొనుగోళ్లు ప్రారంభమయ్యాయని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. మాజీమంత్రి హరీష్ రావును విమర్శించే స్థాయి కాంగ్రెస్‌కు లేదని వారు మండిపడ్డారు. రైతులు పొద్దుతిరుగుడు ధాన్యాన్ని మార్కెట్‌లో పోసి నెలరోజులు గడిచినా తూకం వేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. పొద్దుతిరుగుడు ధాన్యం కొనుగోలు బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే కాదా అని ప్రశ్నించారు. అలాగే వడ్లను ఏ గ్రేడ్‌లో కొనుగోలు చేయకపోవడంపై కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతుల రాస్తారోకోలో హరీష్ రావు మద్దతుగా నిలవడంతో ప్రభుత్వం తన తప్పిదాన్ని సరిదిద్దుకుందని పేర్కొన్నారు. రైతుల ధర్నా ప్రభావంతోనే ఈరోజు నుంచి “ఎ” గ్రేడ్ కింద వడ్ల కొనుగోళ్లు ప్రారంభమయ్యాయని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు మైకుల ముందే ఉపన్యాసాలు చేయడం తప్ప రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. మొక్కజొన్న కొనుగోలు విషయంలో కూడా రైతులను నిర్లక్ష్యం చేస్తూ, సంచులు తమరే కొనుక్కోవాలని చెప్పడం సరికాదని అన్నారు. పొద్దుతిరుగుడు ధాన్యం కొనుగోలులోనూ ప్రభుత్వం విఫలమైందని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామంచ రమేష్, యువజన మరియు విద్యార్థి విభాగాల నాయకులు గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి, మన్నే ఆనంద్, చెట్టుపల్లి భానుచందర్, ఎదుల్ల రాజిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు

చట్టం వెల్దుర్తి: వెల్దుర్తి మండల పరిధిలోని ఉప్పులింగాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలి వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ వంచ.భూపాల్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని స్వచ్ఛమైన, చల్లని త్రాగునీటిని ప్రతిరోజు అందుబాటులో ఉంచేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశాం అని తెలిపారు. అనంతరం గ్రామ పెద్దలు ఖాజా మొహినుద్దిన్, మాజీ ఎంపీటీసీ గుత్తి మైసయ్య మాట్లాడుతూ వేసవికాలం ఎండలు తీవ్రతను దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజల, ప్రయాణికుల, కూలీల రైతుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు ఎంతగానో ఉపయోగపడుతుందని వేసవికాలం వేడి కారణంగా జ్వరం, డీహైడ్రేషన్ సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది కావున ప్రతి ఒక్కరూ ఎక్కువ మొత్తం నీటిని తీసుకోవాలనే ఉద్దేశంతో చలివేంద్రం ద్వారా చల్లని నీరు అందించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలని గ్రామపంచాయతీ చేపట్టిన ఈ కార్యక్రమం మంచి నిర్ణయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నరేష్, ఉప సర్పంచ్ సాతెల్లి ప్రవీణ్, హనుమంతరావు, కృష్ణారెడ్డి, కానుకంటి చందు, గుత్తి ప్రవీణ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతు వారోత్సవంలో రైతులకు అవగాహన

రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ అధికారులు

చట్టం సిద్దిపేట ప్రతినిధి : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల రైతు వేదికలో రైతు వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు నేల ఆరోగ్య పరిరక్షణ సమతుల్య ఎరువుల వాడకం ప్రకృతి వ్యవసాయం వరి రకాలు అంశాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ అనుభవాలను ఇతర రైతులతో పంచుకోవాలని చర్చ గోష్టి వలన వ్యవసాయం సులభతరం అవుతుందని ఈసందర్భంగా రైతులకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెంకటయ్య, ఉప సర్పంచ్ సృజన సంపత్ యాదవ్, ఏఈఓ మీరా తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

చట్టం, నిర్మల్ ప్రతినిధి : మానవసేవ మాధవసేవ అంటున్నా చందాగా కుటుంబ సభ్యులు సమక్షంలో అన్నదాన కార్యక్రమం చేపట్టి తెలంగాణ ఏక్తా సంఘం సభ్యులను ముఖ్య అతిథిగా పిలిపించి వారి సమక్షంలో సోమవారం అన్న దాన కార్యక్రమం చేయడం జరిగింది. తెలంగాణ ఏక్తా సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ ... కుటుంబ సభ్యులు ఇక్కడ వచ్చి అన్నదాన కార్యక్రమం చేపట్టి వృద్ధుల తో సంతోషాన్ని పంచుకోవడం ఇది గర్వకారణం అని తెలిపారు. కులమత బేధాలకు ఎలాంటి తావు లేకుండా వాళ్లలో ఒకరిగా కలిసిపోయి వాళ్ళ కళ్ళలో ఆనందాన్ని నింపి వాళ్ళ మనసును గెలుచుకోవడం ఇది మన అందరి హక్కు. కావున నిర్మల్ యువకులు పెద్దలు అందరూ ఏ శుభకార్యం జరిగిన వృద్ధాశ్రమంలో వచ్చి వాళ్లతో సమయం గడిపి వాళ్లకు సంతోషాన్ని ఇవ్వాలని తెలంగాణ ఏక్తా సంఘం అధ్యక్షులు షేక్ ముజాహిద్ తెలిపారు. ఇట్టి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన కుటుంబ సభ్యులకు షేక్ ముజాహిద్, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఐక్య సంఘం సభ్యులు సాజిద్, అమాన్, మొఇజ్, అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కుటుంబ సభ్యులు, అజహర్ , అన్వర్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

మృతి చెందిన హోంగార్డు కుటుంబానికి జిల్లా ఎస్పీ ఆర్థిక సాయం అందజేత

చట్టం, నిర్మల్ ప్రతినిధి : నిర్మల్ జిల్లాలోని బాసర పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న వెంకట రమణ అనే హోంగార్డు కొన్ని రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మృతి చెందారు.ఈ సందర్భంగా యాక్సిడెంటల్ బెనిఫిట్ స్కీమ్ కింద మృతుడి కుటుంబానికి రూ.30 లక్షల చెక్కును జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తన చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది సంక్షేమం పట్ల ప్రభుత్వం మరియు పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. మృతుడి కుటుంబానికి ఈ ఆర్థిక సహాయం కొంతమేరకు ఆదరణగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

రైతు వేదికలో రైతు వారోత్సవాలు

చట్టం రెంజల్ : రెంజల్ మండల కేంద్రంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల లో భాగంగా సోమవారం జిల్లా ఉన్న తాధికారుల ఆదేశాల మేరకు సోమవారం రైతు వేదిక ఆవరణలో వ్యవసాయ శాఖ అధికారుల ఆహ్వానం మేరకు స్థానిక గ్రామ సర్పంచ్ తిరుపతి లలిత హనుమాన్లు (బుజ్జి) సమావేశానికి విచ్చేసి రైతు వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల సూచన మేరకు రైతులు సాగు చేస్తున్న భూమి మట్టి నమూనా పరీక్షల ద్వారా గుర్తించి భూమికి కావలసినంత ఎరువులు వాడటానికి దోహదపడుతుందని గుర్తు చేశారు. వానకాలం సీజన్ లో బిపిటి, తెలంగాణ సోన్, హెచ్ఎంటి, కూనారం సన్నలు, ఎనిమిది రకాల పంటలు పండించి వరి ధాన్యం సులువుగా ప్రభుత్వానికి విక్రయించడంతోపాటు అధిక లాభాలు పొందవచ్చని గుర్తు చేశారు. ఇందులో భాగంగా ప్రభుత్వం రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడం కోసం ఆయిల్ ఫామ్ పంటలు పండించి అధిక లాభాలు పొందే విధంగా ప్రోత్సహిస్తుందని గుర్తు చేశారు. వ్యవసాయదారులు పండించే పంటలకు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి సూచన మేరకు ఎరువులను వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ తిరుపతి లలిత హనుమాన్లు (బుజ్జి), వ్యవసాయ విస్తీర్ణాధికారి ప్రసాద్, రైతులు, తదితరులు ఉన్నారు.

ప్రజలు స్వీయ గణన చేసుకోవాలి

మద్నూర్ తహసీల్దార్ ఎం డి ముజీబ్ వెల్లడి

చట్టం మద్నూర్; కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం కేంద్రంలో సోమవారం స్వీయ జనగణన కార్యక్రమ ప్రచార రథాన్ని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎం డి ముజీబ్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వీయ జనగణనలో ప్రజలంతా పాల్గొని సక్రమంగా, శ్రద్ధగా జనగణన చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలు స్వీయ గణన పై సోషల్ మీడియా వేదిక పై విస్తృత ప్రచారం చేయడం జరుగుతుంది అని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఎక్కువ మంది సెల్ ఫోన్లు వాడుతున్నందున ప్రజలు స్వచ్ఛందంగా స్వీయ గణన స్వయంగా వివరాలను నమోదు చేసుకోవడం కోసం పౌరులు తమ కుటుంబ వివరాలను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా సొంతంగా మొబైల్ లేదా కంప్యూటర్లో నమోదు చేసుకునే అవకాశం కల్పించడం జరిగింది అన్నారు. https://se.census.gov.in పై పోర్టల్ (లింక్ ద్వారా) ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు వివరాలు నమోదు చేసుకోవచ్చు అన్నారు. కార్యాలయంలో అవగాహన కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం , ASO దత్తు, జూనియర్ అసిస్టెంట్, రవి, ప్రవీణ్, అశోక్ , హుల్లాజీ తదితరులు పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

CHATTAM NEWS

నిజామాబాద్
మంగళవారం
5.05.2026

రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం – బుస్సాపూర్‌లో హరీష్ రావు విమర్శలు

చట్టం – సిద్దిపేట ప్రతినిధి : సిద్దిపేట రూరల్ మండలం బుస్సాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న బీరప్ప ఉత్సవాల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. రైతులకు ఎకరానికి రైతు బందు ఇవ్వడం కూడా భయంతోనే చేస్తున్నారని, 22 రోజులుగా వడ్లు, మక్కలు కొనుగోలు చేయక రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద వడ్లు, మక్కల బస్తాలతో రైతులు పడిగాపులు కాస్తున్నారని విమర్శించారు. గతంలో కెసిఆర్ ఉన్న సమయంలో ఇలాంటి పరిస్థితులు లేవని, ఇప్పుడు ఎందుకు వచ్చాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బుస్సాపూర్ గ్రామ అభివృద్ధిపై మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం

కాలంలో గ్రామంలో విస్తృత అభివృద్ధి జరిగిందన్నారు. 100 శాతం యాదవులకు గొర్రెల యూనిట్లు అందించామని, కురుమ సంఘానికి భవనం నిర్మించామని తెలిపారు. దేవాలయ అభివృద్ధికి నిధులు కేటాయించడం, మినీ ట్యాంక్ ఏర్పాటు చేయడం, సీసీ రోడ్లు నిర్మించడం వంటి అనేక పనులు చేపట్టామని పేర్కొన్నారు. గ్రామంలో అన్ని కుల సంఘాలకు భవనాలు నిర్మించడంతో పాటు, ఎల్లమ్మ గుడి వద్ద ఫంక్షన్ హాల్ నిర్మించామని తెలిపారు. బుస్సాపూర్ మీదుగా రింగ్ రోడ్, అలాగే సమీప గ్రామాలకు రోడ్లు నిర్మించడం ద్వారా రవాణా సౌకర్యాలు మెరుగుపడ్డాయని అన్నారు. సాగు నీటి లిఫ్ట్ పనుల గురించి మాట్లాడుతూ, తన మంత్రి పదవిలో ఉన్న సమయంలోనే 90 శాతం పనులు పూర్తి చేశామని, ప్రస్తుత ప్రభుత్వం వచ్చాక పనులు నిలిచిపోయాయని విమర్శించారు. త్వరలోనే పనులు పూర్తి చేసి పంట పొలాలకు నీరు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బీరప్ప మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బీరప్ప కళ్యాణ మహోత్సవానికి ముధోల్ ఎమ్మెల్యే హాజరు

చట్టం, బాసర : నిర్మల్ జిల్లా బాసర మండల పరిధిలోని బిదరెల్లి గ్రామంలో నూతనంగా శ్రీ మల్లన్న బీరప్ప ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన చేయగా అనంతరం బీరప్ప కళ్యాణోత్సవంలో ముధో నియోజకవర్గ ఎమ్మెల్యే రామారావు పటేల్ పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టి తమ ముక్కులను తీర్చుకున్నారు. అనంతరం మాట్లాడుతూ... గత కొన్ని రోజుల నుండి మా గ్రామంలో బీరప్ప ఆలయం నిర్మించాలని గ్రామస్తులు కోరగా రాష్ట్ర మంత్రులతో మాట్లాడి నిధులు కేటాయించి ఎటి

కేలకు ఆలయ నిర్మాణానికి నాంది పలకడం జరిగిందని అందరూ భక్తిశ్రద్ధలతో ప్రతిరోజు పూజలు చేస్తూ ఎలాంటి మత్తు పదార్థాలకు బానిస కాకుండా ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో పయనించాలంటూ తెలిపారు. అనంతరం బీరప్ప ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేలు సెలవ మెమెంటోతో సత్కరించారు. వీరి వెంట స్థానిక బాసర మండల బిజెపి అధ్యక్షులు పుట్నాల సాయినాథ్. మాజీ జెడ్పిటిసి రమేష్ తో పాటు పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

జిల్లా ఎస్పీ ను కలిసిన నిర్మల్ సబ్ డివిజన్ నూతన డీఎస్పీ పి.శ్రీనివాస్

చట్టం, నిర్మల్ ప్రతినిధి : నిర్మల్ సబ్ డివిజన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీఎస్పీ పి.శ్రీనివాస్ సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకెను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ, నూతన డీఎస్పీకి శుభాకాంక్షలు తెలియజేసి, విధుల్లో నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, శాంతి భద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. అలాగే నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా స్పందించాలని తెలిపారు.

మూడు రాష్ట్రాల్లో బీజేపీ గెలుపు పట్ల నిర్మల్ లో సంబరాలు

చట్టం, నిర్మల్ ప్రతినిధి : మనదేశంలోని ఐదు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికలు భాగంగా మూడు రాష్ట్రాల్లో బిజెపి గెలవడంతో నిర్మల్ పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు సోమవారం సంబరాలు జరుపుకున్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణ గడ్డపై కాషాయా జెండా ఎగరడం కాయం అంటూ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నాయకులు రావుల రాంనాథ్ పేర్కొన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో భాగంగా పశ్చిమబెంగాల్, పుదుచ్చేరి, అస్సాం రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించడంతో నిర్మల్ జిల్లా కేంద్రంలోని బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి నివాసంలో పార్టీ శ్రేణులు నాయకులు సోమవారం సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్ మాట్లాడుతూ బీజేపీపై ప్రజలకు ఉన్న నమ్మకం మరోసారి నిరూపితమైందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై ప్రజల విశ్వాసం స్పష్టంగా బయటపడిందని హర్షం వ్యక్తం చేశారు. బెంగాల్, తమిళనాడులో హిందూ సనాతన ధర్మాన్ని అవహేళనగా మాట్లాడిన ముఖ్యమంత్రులను అక్కడి ప్రజలు గద్దె దించారని అన్నారు. అన్ని పార్టీలు ఏకమైన బీజేపీ విజయాన్ని ఆపలేకపోయారని ఎద్దేవా చేశారు. కేరళ రాష్ట్రంలో బీజేపీకి ఓటు బ్యాంకు పెరిగిందని తెలిపారు. నెక్స్ట్ టార్గెట్ తెలంగాణ రాష్ట్రమని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురవేసేందుకు ఈనెల 10న రాష్ట్రానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ వస్తున్నారని అన్నారు. ఈ విజయాలు కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మెడిసెమ్మ రాజు, ముత్యం రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు సాదాం అరవింద్, శ్రీరామోజు నరేష్, గంజి రాజు, కూన శశాంక్, జింక సూరి, ఖమ్మం సురేందర్, సూరజ్ నాయక్, ముత్యం, బీజేపీ నాయకులు అనిల్, వెంకటేష్, రాము తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పటేల్ హయాంలోనే సాగునీటి రంగం అభివృద్ధి

చట్టం, భైంసా : ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ హయాంలో నే సాగునీటి రంగం అభివృద్ధి చెందుతుందని సర్పంచ్ సిరం రాజమణి శ్రీనివాస్ అన్నారు. సోమవారం భైంసా మండలంలోని ఇలేగాం గ్రామంలో 25 లక్షల రూపాయల నిధులతో చెరువు మరమ్మత్తులకు భూమి పూజ చేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. సిరాల ప్రాజెక్ట్ కు నిధులు మంజూరు చేయించి, స్వల్ప కాలం లోనే పునర్నిర్మించి సాగునీటిని అందించారన్నారు. అదే విధంగా ఇంకో చెరువు కట్ట తెగిపోతే దాన్ని నిర్మించడం జరిగిందన్నారు. దశల వారి గా గ్రామ అభివృద్ధి కి నిధులు ఇస్తున్నందుకు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు చెప్పారు. కార్యక్రమం లో ఉపసర్పంచ్ శ్రీనివాస్ ఇరిగేషన్ ఏ. ఇ. మనోజ్ కుమార్, నాయకులు శివాజీ పటేల్, వార్డు సభ్యులు కొండిబా, రాజు, మాజీ ఎం. పి టి. సి. సుభాష్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకి ఉపయోగకరం వేసవి శిక్షణ శిబిరం

చట్టం, బోథ్ : ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ చొరవతో జిల్లాలోని పోలీస్ స్టేషన్ పరిధిలో వేసవి శిక్షణ శిబిరం ఏర్పాటు చేసారు. బోథ్ మండల కేంద్రములో పోలీస్ స్టేషన్ లో సోమవారం వేసవి శిక్షణ శిబిరాన్ని బోథ్ సీఐ గురు స్వామి, బోథ్ ఎస్సై పురుషోత్తం ప్రారంభించారు. సీఐ గురు స్వామి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు, అలాగే ఆటలతో శారీరకంగా దృఢంగా అవుతాము అని అలాగే యోగ నిత్య జీవితములో భాగం అవ్వాలి అని యోగ చేయడం వల్ల ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పొందుతుందని, కరాటే వల్ల మనల్ని మనం రక్షించుకోవచ్చు అని తెలిపారు. మే 4 నుండి మే 30 వరకు యోగ, కరాటే, ఇండోర్ గేమ్స్ సాగుతాయి అని తెలిపారు. బోథ్ ఎస్సై పురుషోత్తం మాట్లాడుతూ పిల్లలు చరవాణి అలవాటు పడుతున్నారు ఇలాంటి శిక్షణ శిబిరాల్లో విద్యార్థులు పాల్గొంటే వారిలో మార్పు వస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఈటీ రమేష్ రెడ్డి,యోగ శిక్షకురాలు మునిగేల యోగిత,కరాటే శిక్షకుడు రాజ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బెంగాల్ లో బీజేపీ గెలుపు తో బాసరలో సంబరాలు

చట్టం, బాసర : సోమవారం ఉత్కంఠగా సాగిన పశ్చిమ బెంగాల్ ఓట్ల లెక్కింపు ప్రక్రియలో భాగంగా హామీ తుమి అంటూ పోరా హోరి పోరులో చివరకు బిజెపి భారీ మెజారిటీతో గెలుపొందింది. దేశ ప్రధాని మోడీ, అమిత్షా కష్టం ఫలించింది అని బాసర బీజేపీ అధ్యక్షులు పుట్నాల సాయినాథ్ అన్నారు. పశ్చిమ బెంగాల్లో బిజెపి గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పశ్చిమ బెంగాల్ బిజెపి భారీ మెజార్టీతో గెలిచినందుకు సాయంత్రం బాసర మండల కేంద్రంలోని వివేకానంద చౌరస్తా వద్ద టపాసులు పేల్చి స్వీట్లు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ బాసర మండల అధ్యక్షులు పుట్నాల సాయినాథ్, బాసర మాజీ సర్పంచ్ బిజెపి సీనియర్ నాయకులు పో సతీష్ రావు, మనోహర్ రావు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

నిరుపేదలకు గృహాలు కల్పించడమే లక్ష్యం: ముస్తాబాద్‌లో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు



చట్టం ముస్తాబాద్: రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిర్మించిన ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ముస్తాబాద్ కేంద్రంతో పాటు సేవాలాల్ తండా (బట్టొని తాళ్లు), మోహిని కుంట, చీకోడ్, గోపాల్ పల్లె, గూడూరు ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు, గూడు లేని పేదలు ఎవరూ ఉండకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. నిరుపేదల స్వంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు అందించనున్నట్లు తెలిపారు. గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలుపుతూ నూతన పట్టు వస్త్రాలను అందజేశారు. ఇళ్ల నిర్మాణానికి సహకరించిన ప్రభుత్వ ప్రతినిధులకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నిర్మల్ మేనేజ్‌మెంట్ హాస్టల్ ఆ "పూర్వ" విద్యార్థుల సమ్మేళనం

చట్టం, నిర్మల్ ప్రతినిధి : నిర్మల్ జిల్లా కేంద్రంలో మేనేజ్‌మెంట్ హాస్టల్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. 2000 నుండి 2025 వరకు చదివిన విద్యార్థులు మారుతీ ఇన్ హోటల్‌లో సామూహికంగా కలుసుకుని ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉదయం ప్రారంభమై రాత్రి వరకు కొనసాగింది. కార్యక్రమం ప్రారంభంలో గౌతమ బుద్ధుడు, డాక్టర్ భీంరావు అంబేద్కర్ చిత్రపటాలకు పూజలు నిర్వహించారు. అనంతరం బుద్ధివందన, ధమ్మవందన, సంఘ వందనతో పాటు త్రిశరణ, పంచశీల స్వీకరించి కార్యక్రమాన్నిప్రారంభించారు.ఈ సందర్భంగా అప్పటి హాస్టల్ వార్డెన్ నీరటి రాజేశ్వర్, హాస్టల్‌కు భవనం అందించిన అయిండ్ల భూపాల్ రెడ్డి, నిర్మల్ రూరల్ ఎస్సై లింబాద్రిని పూర్వ విద్యార్థులు సన్మానించారు. పూర్వ విద్యార్థులు పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆత్మీయంగా కలుసుకున్నారు. ప్రస్తుతం వారు వ్యవసాయం, పోలీస్ శాఖ, విద్యా రంగం, వ్యాపారం, ప్రైవేట్ సంస్థలు, రాజకీయాలు, కళారంగాల్లో స్థిరపడ్డామని తెలిపారు. ఈ సమ్మేళనం ప్రతి సంవత్సరం నిర్వహించాలని తీర్మానం చేశారు.కార్యక్రమం ముగింపులో పాల్గొన్నవారందరికీ మెమెంటోలు అందజేశారు. మధ్యలో జానపద కళాకారులు అష్ట దిగంబర్, లక్ష్మణ్, విట్టల్, పెంటయ్య, రవీందర్, కిషోర్ పాటలతో ప్రేక్షకులను అలరించారు. కార్యక్రమ సమన్వయాన్ని డి. సుధాకర్ నిర్వహించగా, రమేష్, ప్రమోద్, కాంభ్లీ విట్టల్, భీంరావ్, మురళి, వాడేకర్ లక్ష్మణ్, దిగంబర్, కిషోర్, అనిల్ తదితరులు కీలక పాత్ర పోషించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు.

భైంసాలో బంజారా సంఘాల వినతి

కుల ధృవీకరణ పత్రాల సమస్యపై చర్యలకు హామీ

చట్టం, భైంసా : భైంసా పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ముధోల్ మండల్ బంజారా సంఘం, గిరిజన నాయకులు సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. బంజారా గిరిజనులకు కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయడంలో గత పది నెలలుగా ఆలస్యం జరుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు గురుకుల, నవోదయ ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవాలంటే కుల ధృవీకరణ పత్రం తప్పనిసరి అయినప్పటికీ, సంబంధిత అధికారుల నుంచి అనవసర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. 1977 ఓటరు జాబితాలో తండ్రి లేదా తాత పేర్లు ఉండాలని, అలాగే పట్టా పాస్ పుస్తకం, పహాని, 1బి వంటి పత్రాలు సమర్పించాలని కోరుతున్నారని, అయినప్పటికీ దరఖాస్తులు ఆమోదం పొందడం లేదని వివరించారు. డిసెంబర్ నెలలో దాదాపు 12 మంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు ధృవీకరణ పత్రాలు మంజూరు కాలేదని, విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటోందని పేర్కొన్నారు. ఈ సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్‌ను కోరారు. దీనిపై స్పందించిన సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్ సమస్యను రెండు రోజుల్లో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం నాయకులు రాథోడ్ గణపతి, రాథోడ్ రామ్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా శ్రీ బీరప్ప దేవుని విగ్రహ ప్రతిష్టాపన

మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

చట్టం, బాసర : నిర్మల్ జిల్లా బాసర మండలంలోని సోమవారం బిదరెల్లి గ్రామం లో శ్రీ బీరప్ప దేవుని ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది. వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొని బీరప్ప ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేపట్టి తమ మొక్కులను తీర్చుకున్నారు. కార్యక్రమంలో బాసర సర్పంచ్ వెంకటేష్ గౌడ్, కీర్గుల్ బి మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, బిదరెల్లి మాజీ సర్పంచ్ దిగంబర్, బాసర మాజీ సర్పంచ్ లక్ష్మణ్ రావు, AMC డైరెక్టర్ సుధాకర్, మాజీ సర్పంచ్ అమృత్ పటిల్, మాజీ సర్పంచ్ మైసజీ, నందు, గంగాధర్, ప్రకాష్, రాము, లక్ష్మణ్ మరియు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలి

మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్

చట్టం, బాసర : నిర్మల్ జిల్లా బాసర మండల పరిధిలోని బిజిరెల్లి గ్రామంలో సోమవారం బీరప్ప కల్యాణ మహోత్సవాన్ని సందర్శించిన ముధో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే భోస్లే నారయణ రావు పటేల్ ఆలయానికి చేరుకొని కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం బిరప్ప దేవుడి దర్శనం చేసుకునీ. బిరప్ప దేవుడి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో భోస్లే నారయణ రావు పటేల్ తో పాటు పలు గ్రామాల నుండి వచ్చినటువంటి భక్తులకు భోజనం వడ్డన చేసారు. భక్తుల యొక్క కష్ట,సుఖాలని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ బీరప్ప ఆలయం ద్వారా గ్రామంలోని ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడవాలంటే అదేవిధంగా కార్యక్రమాలు చేపట్టి ముఖ్యంగా యువత పెడదారి పట్టకుండా మంచి మార్గాన్ని ఎంచుకొని ఇంటివారితో కలిసి మెలిసి ఉండి సభ్య సమాజంలో గ్రామ మండల జిల్లా పేరు తెచ్చే విధంగా మంచిగా చదువుకొని ఉద్యోగం సంపాదించాలని ఆ వీరప్ప యొక్క ఆశీస్సులు గ్రామంలో అందరికీ ఎల్లవేళలా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిద్రెల్లి గ్రామానికి చెందిన కురుమ సంగం సభ్యులు, గ్రామస్థులు డీసీసీ ఉపాధ్యక్షుడు మమ్మాయి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర చంద్రే, తానూర్ మాజీ ఎంపీపీ చంద్ర కాంత్, సాయినాథ్, అట్టళ్ దేవిదాస్, జాదే శ్రీనివాస్, ఆత్మ కమిటి డైరెక్టర్ స్వామి, గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నవీపేట్ లో బిజెపి శ్రేణుల సంబరాలు

చట్టం నవీపేట్ : ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు విడుదల నేపథ్యంలో మూడు రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించడం పై నవీపేట్ మండల కేంద్రంలో బిజెపి పార్టీ శ్రేణులు టపాసులు పేల్చి, మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ద్యాగాసరీన్ మాట్లాడుతూ మూడు రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించినందుకు రాబోయే రోజుల్లో తెలంగాణ గడ్డపై కూడా బిజెపి జెండా ఎగరవేసే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కార్యకర్తలను కోరారు. దేశవ్యాప్తంగా ప్రజలు రోజురోజుకు బిజెపి పై అభిమానం మరింత పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పిల్లి శ్రీకాంత్, సీనియర్ నాయకులు పుట్ట శ్రీనివాస్ గౌడ్, సర్పంచులు గంగాధర్, సుంకరి రాజు, మండల ప్రధాన కార్యదర్శులు మంత్రి రాజేందర్ గౌడ్, నీరుడి భూషణ్, కోరే గంగాధర్, పండ్ల శ్రీను, ఉప సర్పంచ్ శ్రీనివాస్, బునాది ప్రవీణ్, నవీన్, ప్రేమ్ సింగ్, గంగోని రాము, గోపాల్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీ వేణుగోపాల స్వామి రథోత్సవం

చట్టం, శివ్వంపేట : మెదక్ జిల్లా శివ్వంపేట మండలం దొంతి గ్రామంలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో సోమవారం నాడు శ్రీ వేణుగోపాల స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. సాంప్రదాయ బద్ధంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. దీంట్లో భాగంగా కూచిపూడి తెలంగాణ,పేరిని కోలాటాలు, అదేవిధంగా బోనాల ప్రదర్శన కూడా ఏర్పాటు చేయడం జరిగింది. భక్తుల సౌకర్యార్థం శివ్వంపేట పిఏసిఎస్ మాజీ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, అన్నదాన వితరణ ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా ప్రముఖ సంఘ సేవకులు శివ్వంపేట మాజీ జడ్పిటిసి సభ్యులు పబ్బ మహేష్ గుప్తా, వాటర్ బాటిల్ వితరణ కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ధర్మకర్తలు అమరేందర్ రెడ్డి, సంజయ్ కుమార్ రెడ్డి, ఉప సర్పంచ్ మౌనిక, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భావన గారి శ్రీనివాస్, లక్ష్మి కాంతారావు, సుక్క శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

భైరాపూర్ యువ రైతు ఘన విజయం – లక్ష్మణ్‌కు ఉత్తమ రైతు సన్మానం

చట్టం న్యూస్ బీర్కుర్ : కామారెడ్డి జిల్లా బీర్కూరు మండలం బైరాపూర్ గ్రామానికి చెందిన యువ రైతు ఘనపురం లక్ష్మణ్ ఒక ఎకరాలోనే 49 క్వింటాళ్ల ధాన్యం పండించి గ్రామంలోనే అత్యధిక దిగుబడి సాధించి ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన పండించిన ధాన్యం మొత్తం 70 కిలోల బస్తాలుగా 70 బస్తాలు రావడం విశేషం. ఈ అరుదైన సాధనతో లక్ష్మణ్ గ్రామ రైతులకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో లక్ష్మణ్‌ను “ఉత్తమ రైతు”గా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొగల్ గోందా, వ్యవసాయ అభివృద్ధి అధికారి ఏడిఓ అరుణ , వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ రాజేష్ గ్రామ కార్యదర్శి కుమారి మరియు గ్రామ పెద్దలు గోపీనాథ్, పండరి పటేల్, టీ. సంజీవ్, మార్కెట్ కమిటీ సభ్యుడు రాంబాబు, రైతులు సంపంగి భాగయ్య తదితరులు హాజరై లక్ష్మణ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఆధునిక పద్ధతులు పాటిస్తూ కృషి చేస్తే మంచి దిగుబడులు సాధ్యమని, లక్ష్మణ్ విజయాన్ని ఇతర రైతులు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.

ప్రభుత్వ పాఠశాలలు పేదల పాలిట సరస్వతి నిలయాలు

చట్టం పోతంగల్ /కోటగిరి: నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి 567 మార్కులతో మండల స్థాయి ప్రభుత్వ పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థిని వేదశ్రీ ని పేదల పెన్నిధి, సామాజిక సేవకులు డాక్టర్ ఎం ఏ హకీమ్ మండల విద్యా అధికారి శంకర్ ఆధ్వర్యంలో వేదశ్రీకి స్వీట్లు,శాలువాపూలమాలలతో సత్కరించి విలువైన మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో సమాజ సేవకులు డాక్టర్ ఎంఏ హకీం మాట్లాడుతూ ముందుగా అమ్మాయి చదువును గుర్తించి ప్రోత్సహించిన పాఠశాల ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి విద్యార్థి తనదైన శైలిలో ఉన్నత స్థానంలో ఉండాలని ఆలోచించుకొని ఒక దిశ నిర్దేశాన్ని ఏర్పాటు చేసుకొని చదువుకుంటే వారు అనుకున్న స్థాయికి చేరుకుంటారని ఇప్పటినుండి విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో ఒక మంచి మార్గాన్ని ఎంచుకోవాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం మండలంలోని ఆరు ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల విద్యార్థులందరికీ, ఒక ప్రైవేట్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ఆయన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శంకర్, హంగర్గా ఫారం మాజీ సర్పంచ్ ఏజాజ్ ఖాన్, జల్లా పల్లి ఫారం మాజీ సర్పంచ్ అమీనాభిషేరు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విధులకు గైర్హాజరైన రికార్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్ : జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

చట్టం పెద్దపల్లి : పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల తహసీల్దార్ కార్యాలయం లో రికార్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కె. చిరంజీవిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఉత్తర్వులు జారీ చేశారు. కె. చిరంజీవి విధులకు గైర్హాజరు కావడంతో పాటు, ఫోన్ కాల్స్‌కు స్పందించకపోవడం, వివరణ కోరుతూ జారీ చేసిన మెమోలను స్వీకరించకపోవడం గమనార్హమని కలెక్ట ర్ తెలిపారు. ఈ విషయంపై కమాన్‌పూర్ తహసీల్దార్ నివేదిక అందడంతో, సంబంధిత ఉద్యోగిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా, శాఖాపరమైన విచారణ చేపట్టనున్న నేపథ్యంలో ఎ.పి. సివిల్ సర్వీసెస్ (సీసీఏ) నిబంధనల ప్రకారం కె. చిరంజీవిని సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసిన ట్లు కలెక్టర్ వెల్లడించారు. సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసిన తేదీ నుండి అమల్లో ఉంటాయని, విచారణ పూర్తయ్యే వరకు కొనసాగుతాయని తెలిపారు. సస్పెన్షన్ కాలంలో సంబంధిత ఉద్యోగి ముందస్తు అనుమతి లేకుండా హెడ్‌క్వార్టర్స్‌ను వీడరాదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

భూసార పరీక్షలతో పంటల ఉత్పాదకత పెంపు

రైతులకు ఏడీఏ అరుణ అవగాహన

చట్టం న్యూస్ బీర్కూర్ : బీర్కూర్ మండల కేంద్రంలో రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుస రించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవ చ్చని బాన్సువాడ వ్యవసాయ శాఖ ఏడీఏ అరుణ తెలిపారు. సోమవారం బీర్కూర్, బైరాపూర్ గ్రామాల్లోని రైతు వేదికల్లో నిర్వహించిన రైతు వా రోత్సవాల కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భూమిలోని పోషకాల స్థితిని తెలుసుకోవడానికి భూసార పరీక్షలు కీలకమని పేర్కొన్నారు. భూమిని సాగు చేయడానికి ముందే పరీక్షలు నిర్వహిస్తే నేల స్వభావం, లోపాలు, అవసరమైన పోషకాలు గురించి స్పష్టత వస్తుందని చెప్పారు. ఆ వివరాల ఆధారంగా పంటలను ఎంపిక చేసుకోవడం, అవసరమైన ఎరువులను సరైన మోతాదులో వినియోగించడం ద్వారా ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతాయని వివరించారు. అధికంగా రసాయన ఎరువుల వినియోగం భూమి సారాన్ని తగ్గించే ప్రమాదం ఉందని హెచ్చరించిన ఆమె, రైతులు సేంద్రియ ఎరువులు, పచ్చిరొట్ట పంటలను వినియోగించడం ద్వారా నేల నాణ్యతను మెరుగుపరచుకోవాలని సూచించారు. దీని వల్ల పంటల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు భూమి దీర్ఘకాలిక సారవంతత కూడా పెరుగుతుందని తెలిపారు. అలాగే రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలను వివరించి, వాటిని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ అవసరమైన సాంకేతిక సలహాలు అందిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు మీనా, వెంకటేశ్‌తో పాటు గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బిజెపి విజయ దుందుభి కార్యకర్తల సంబరాలు

చట్టం వెల్దుర్తి: భారతదేశంలో జరిగిన ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల్లో భాగంగా మూడు రాష్ట్రాల్లో బిజెపి గెలవడంతో వెల్దుర్తి పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుని ఆధ్వర్యంలో సర్పంచులు ఆదర్శ్, మల్లేశం గౌడ్, మండల కాషాయ దళం బాణసంచాలు కాల్చి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పడిగే దాసు మాట్లాడుతూ దేశంలో ఐదు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో భాగంగా మూడు రాష్ట్రాల్లో బిజెపి విజయ దుందుభి మోగించింది. రానున్న ఎన్నికల్లో తెలంగాణ గడ్డపై కాషాయపు జెండా ఎగరడం ఖాయమని పేర్కొన్నారు. సర్పంచులు ఆదర్శ్ మల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రాన్ని అప్రతిహంగా మూడు పర్యాయాలు ఏలిన తృణమూల్ కాంగ్రెస్‌అధినేత్రి మమతా బెనర్జీ 15 ఏళ్ల చరిత్రను భారతీయ జనతా పార్టీ గద్దె దించింది ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, వంటి అగ్ర నాయకులు ఎన్నికల ప్రచారాన్ని ముందుండి నడిపించడం వలన ఈ అఖండ విజయాన్ని సాధించాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు కోదండ శేఖర్ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు నవీన్, ఉప సర్పంచ్లు బాబు ముదిరాజ్, శ్రీనివాస్ గౌడ్, నవీన్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజ్, ఉపాధ్యక్షుడు నరేష్, సీనియర్ నాయకులు కర్రె వెంకటేశం ముదిరాజ్, శివరాములు, బూత్ అధ్యక్షులు రంజిత్ రెడ్డి, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన మున్సిపల్ కమిషనర్ కు సన్మానం

చట్టం భీంగల్ : భీంగల్ పట్టణం లోని పురపాలక కార్యాలయం నందు ఇటీవల ఆసిఫాబాద్ మున్సిపాలిటీ నుండి బదిలీపై వచ్చిన మున్సిపల్ కమిషనర్ డి.గజానంద్ గ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ బోదిరే నాగమణి స్వామి, వైస్ చైర్ పర్సన్ సంటి లత నర్సయ్య, కౌన్సిలర్ లు మర్యాదగాపూర్వకంగా కలిసి సన్మానించారు. మున్సిపల్ సిబ్బంది వారిని కలిసి అభినందనలు తెలిపారు.

బాధితులకు ప్రభుత్వం ఆదుకోవాలి

నూర్ భాషా దూదేకుల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ లాల్ మొహమ్మద్

(**చట్టం ప్రతినిధి కామారెడ్డి**) కామారెడ్డి రైల్వే స్టేషన్ ఎదురుగా శనివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాద బాధితులకు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రాష్ట్ర అధికార ప్రతినిధి ,జిల్లా అధ్యక్షుడు షేక్ లాల్ మహమ్మద్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అగ్ని ప్రమాదం సంభవించడానికి గల కారణాలను అధికారులు వెంటనే తెలుసుకొని చర్యలు తీసుకోవాలన్నారు. అగ్ని ప్రమాదాన్ని ఎవరు కూడా రాజకీయం చేయ వద్దన్నారు. చిరు వ్యాపారులు వ్యాపారం గడుస్తేనే పొట్ట నిండుతదనే ఉద్దేశంతోనే వ్యాపారం చేస్తున్నారన్నారు. కానీ ఇప్పటివరకు అధికారులు కారణాలు తెలుసుకోలేదన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ వెంటనే రాష్ట్ర ప్రభుత్వానికి రిపోర్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కామారెడ్డిలో అగ్ని ప్రమాదం జరిగితే అగ్నిమాపక శాఖలో సరైన వ్యవస్థ లేదన్నారు. ఒకటే వాహనంతో అగ్నిని ఎలా నివారిస్తారని ఆయన ప్రశ్నించారు. అగ్నిమాపక శాఖ అధికారులు కూడా నిర్లక్ష్యం వీడి వెంటనే వ్యవస్థ కోసం ప్రయత్నం చేయాలన్నారు. రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న దుకాణదారులకు రాష్ట్ర అధికారులు వెంటనే పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సంపత్ గౌడ్ నాయకత్వంలో దూసుకపోతున్న బీఆరెస్

మండలంలో కొనసాగుతున్న భారీ చేరికలు

చట్టం న్యూస్, లింగంపేట్ : లింగంపేట్ మండలంలో బీఆరెస్ పార్టీ కార్యకలాపాలు వేగంగా కొనసాగుతున్నాయి. మండలంలోని పలు గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పార్టీలో చేరుతున్నారు. జిల్లాలో పార్టీని బలోపేతం చేయాలనే లక్ష్యంతో సాగుతున్న చేరికల కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోంది. సోమవారం జల్దిపల్లి గ్రామానికి చెందిన అల్లం గోపాల్, కుంటా దుర్గయ్య, చిరంజీవి, నారాయణ, చిలక సుధాకర్ దేశ్వంత్, కిష్టయ్య, అల్లం రాములు, గల్లా బాగయ్య, తీగల బాలయ్య గంగారం తదితరులు బీఆరెస్ పార్టీలో చేరారు. వీరితో పాటు వివిధ పార్టీలకు చెందిన సుమారు 50 మంది కార్యకర్తలు కూడా పార్టీలో చేరినట్లు సమాచారం. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సంపత్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బీఆరెస్ పార్టీ పనిచేస్తోందన్నారు. పార్టీ నాయకత్వంపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని, అందువల్లే స్వచ్ఛందంగా ప్రజలు పార్టీలో చేరుతున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీఆరెస్ మరింత బలమైన రాజకీయ శక్తిగా ఎదుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పోకల సాయిరాం, జిల్లా కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు జైల్ సింగ్, మండల ఎస్సీ అధ్యక్షుడు బ్యాగరీ సాయిలు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

షబ్బీర్ అలీని కలిసిన కామారెడ్డి నూతన మండల కాంగ్రెస్ అధ్యక్షులు

- **గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతంపై దిశానిర్దేశం**
- **మండల కమిటీల నియామకం వేగవంతం చేయాలని సూచన**

(**చట్టం ప్రతినిధి కామారెడ్డి**) కామారెడ్డి నియోజకవర్గంలో నూతనంగా నియమితులైన మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆదివారం హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీ షబ్బీర్ అలీ గారిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

పార్టీ బలోపేతంపై చర్చ:
రాబోయే రోజుల్లో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని నూతన మండల అధ్యక్షులకు షబ్బీర్ అలీ దిశానిర్దేశం చేశారు. గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి, వెంటనే మండల కమిటీలను నియమించాలని ఆయన కోరారు.

హాజరైన నాయకులు:
ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, నూతన మండల అధ్యక్షులు పాత రాజు, ఆశబోయిన శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, నోషిలాల్ పాల్గొన్నారు. అలాగే మాజీ మండల అధ్యక్షులు అనంత్ రెడ్డి, సుతారి రమేష్, కౌన్సిలర్ మోతిలాల్, మాజీ జడ్పీటీసీ తీర్మాల్ గౌడ్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఇంద్రాసేన రెడ్డి, సర్పంచులు ఇరేణి నర్సయ్య, సదర్ నాయక్, అనిల్, సంతోష్ రెడ్డి, సంతోష్ భూక్యా, స్వామి, రావుల వినోద ప్రభాకర్, మల్లేష్, సంజీవ్, సీనియర్ నాయకులు భూమాగౌడ్, సుదర్శన్, అబ్రబోయిన స్వామి, లింబాద్రి, భాశెట్టి నాగన్న, శంకర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, శ్రీకాంత్, శ్రవణ్, ప్రేమయ్య, వినీత్, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు హాజరయ్యారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99వ రోజున కార్యక్రమం

ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ సీమ షెట్కర్

చట్టం బిచ్కుంద ; ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజు బిచ్కుంద మండలంలోని బిచ్కుంద రైతు వేదికలో రైతు మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిచ్కుంద మున్సిపాలిటీ చైర్పర్సన్ సీమ షెట్కార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రైతులకు నేల ఆరోగ్య పరిరక్షణ గురించి వివరించడం జరిగింది, నేల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మట్టి నమూనా తీసే విధానం గురించి వివరించడం జరిగింది. రసాయన ఎరువులు ముఖ్యంగా అధిక మోతాదులో యూరియా వాడడం వల్ల మన ఆరోగ్యానికి, పర్యావరణానికి మరియు నేలకు కలిగే నష్టాల గురించి వివరిస్తూ ప్రత్యామ్నాయంగా వివిధ రకాల సేంద్రియ ఎరువులు మరియు నానో యూరియా వాడుకోవాలని రైతులకు సూచించడం జరిగింది. అదేవిధంగా వానకాలంలో ప్రభుత్వం నిర్ణయించిన తొమ్మిది రకాల సన్న వడ్లు మాత్రమే రైతులు పండించుకొని క్వింటాలికి 500 రూపాయలు చొప్పున సన్న వడ్లకు బోనస్ పొందగలరని రైతులకు సూచించడం జరిగింది. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతుల క్షేత్రాల నుంచి గ్రామానికి 10 చొప్పున మట్టి నమూనాలు సేకరించి పరీక్ష కేంద్రాలకు పంపించడం జరిగింది, ఆ మట్టి పరీక్ష కార్డులను నేటి కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చేతుల మీదుగా రైతులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిచ్కుంద మున్సిపల్ చైర్పర్సన్ సీమ శెట్కార్ , బిచ్కుంద వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కవిత ప్రభాకర్ రెడ్డి , బిచ్కుంద మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ భాగ్యలక్ష్మి ప్రేమ్ కుమార్ , బిచ్కుంద మున్సిపల్ కౌన్సిలర్లు ధర్పల్ గంగాధర్ , నౌషా నాయక్ , ముజాహిద్ , మారుతి పటేల్ , వాజిద్ నగర్ గ్రామ సర్పంచ్ గోపాల్ రెడ్డి , బిచ్కుంద వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిని అశోక్ , మండల వ్యవసాయ అధికారి అమర్ ప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారి శివలింగ్ మరియు రైతులు పాల్గొన్నారు

సిద్దిపేటలో ఘనంగా హనుమాన్ తెప్పోత్సవం

చట్టం – సిద్దిపేట ప్రతినిధి : అంజన్న దయ ఉంటే అన్నీ ఉన్నట్టేనని, హనుమాన్ మాలధారణ భక్తుల విశ్వాసం ప్రతి ఏడాది పెరుగుతోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట కోమటి చెరువులో ఆదివారం రాత్రి నిర్వహించిన హనుమాన్ తెప్పోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆశ్రమంలో పూర్ణాహుతి పూర్తి చేసుకుని విజయవాడకు వెళ్లాల్సి ఉన్నప్పటికీ, సిద్దిపేటలో జరుగుతున్న ఈ ఆధ్యాత్మిక వేడుకలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించడం హనుమంతుడి అనుగ్రహంతోనే సాధ్యమైందని చెప్పారు. తెలంగాణలో ప్రత్యేకంగా సిద్దిపేటలోనే ఈ తెప్పోత్సవం జరుగుతుండటం గర్వకారణమన్నారు. ప్రతి సంవత్సరం విజయవాడలో కృష్ణానదిలో జరిగే స్థాయిలోనే సిద్దిపేట కోమటి చెరువులో గోదావరి జలాలతో హనుమాన్ తెప్పోత్సవం నిర్వహించడం విశేషమన్నారు. మండుటెండల్లో కూడా కోమటి చెరువు నిండుగా ఉండటం కాళేశ్వరం ప్రాజెక్ట్ ఫలితమని తెలిపారు. ఎక్కడ హనుమంతుడి నామస్మరణ ఉంటుందో అక్కడ ఆధ్యాత్మిక భావనతో పాటు మనోధైర్యం, విశ్వాసం పెరుగుతాయని పేర్కొన్నారు. అంజన్న ధైర్యానికి ప్రతీక, విశ్వాసానికి ప్రతిరూపం, గురుభక్తికి నిదర్శనమని వివరించారు. సిద్దిపేట ఆధ్యాత్మిక వనంగా మారిందని, హనుమాన్ నామస్మరణ వటవృక్షంలా విస్తరిస్తోందన్నారు. ఈ ఏడాది 11వ సంవత్సరం పూర్తి చేసుకున్న ఈ వేడుకను వచ్చే సంవత్సరం పుష్కర తెప్పోత్సవంగా ఘనంగా నిర్వహించాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. మూడు రోజుల పాటు డిగ్రీ కళాశాల మైదానంలో లక్ష హనుమాన్ చాలీసా పారాయణం, యాగాలు నిర్వహించడం విశేషమన్నారు. ఈ సంప్రదాయాన్ని భవిష్యత్తులో కూడా కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆశీస్సులు స్వీకరించారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), సిద్దిపేటకు రెండు నూతన ఏఈడీపీ కోర్సుల మంజూరు

చట్టం సిద్దిపేట ప్రతినిధి : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి)సిద్దిపేటలో 202627 విద్యా సంవత్సరానికి విద్యార్థులకు ఉ ద్యోగ ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు రెండు నూతన అప్రెంటిస్షిప్ ఎంబీడెడ్ డిగ్రీ ప్రోగ్రాం (ఏఈడీపీ) కోర్సులు మంజూరయ్యాయని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. సునీత తెలిపారు. కొత్తగా బిఎస్సీ ఫార్మా ఘూటికల్ మ్యానుఫ్యాక్చరింగ్ అండ్ క్వాలిటీ (ఏ ఈ డిపి), బిఎస్సి ఫిషరీస్ అండ్ ఆక్వా కల్చర్ (ఏ ఈ డిపి)ప్రారంభం కానున్నాయని, బీఎస్సీ లైఫ్ సైన్సెస్ లో మెడికల్ ఫిజియాలజీ అనే కొత్త సబ్జెక్టును కూడా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ ఏఈడీపీ కోర్సులో మూడవ సంవత్సరం అప్రెంటిషిప్ విధానం అమల్లోకి రానుందని, దీంట్లో భాగంగా సంబంధిత పరిశ్రమలో చేరాల్సి ఉంటుందని, తద్వారా సంబంధిత రంగాల్లో శిక్షణ పొందుతారని, అలాగే విద్యార్థులకు ప్రతినెల భృతి కింద కనీసం 9000 రూపాయలు చెల్లిస్తారని తెలిపారు. ఈ కోర్సులు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే కాకుండా చదువు పూర్తయ్యేసరికి ఉపాధి అవకాశాలను పొందేందుకు దోహదపడతాయని తెలిపారు. కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఆధునిక సదుపాయాలు ద్వారా నాణ్యమైన విద్య అందించబడుతుందని ప్రిన్సిపల్ వివరించారు. ఈ విద్యా సంవత్సరానికి 202627 సంబంధించిన పలు కోర్సుల్లో సీట్ల పెంపు కూడా చేపట్టినట్లు తెలిపారు. బిఏ (సిబిసిఎస్) ఇంగ్లీష్ మీడియం లో 180 సీట్లకు అదనంగా 60 సీట్లు, బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ లో 360 సీట్లకు అదనంగా 60 సీట్లు, బీఎస్సీ ఫిజికల్ సైన్స్ (సిబిసిఎస్) లో 300 సీట్లకు అదనంగా 60 సీట్లు, పెంచినట్లు పేర్కొన్నారు. దీంతో కళాశాలలో మొత్తం సీట్లు 1920కు పెరిగినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఈ కొత్త కోర్సులను సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని, దోస్త్ వెబ్ ఆప్షన్ల ద్వారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ సిద్దిపేట(16025), ఎంపిక చేసుకొని ప్రవేశం పొందాలని ప్రిన్సిపల్ సూచించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి బాల కృష్ణారెడ్డి కళాశాల విద్యా కమిషనర్ దేవసేన కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్లు కు కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు. దోస్త్ అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందని, ఈనెల 7 వరకు మొదటి విడత రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చని, 8 వరకు వెబ్ ఆప్షన్ల ఎంపిక ప్రక్రియ ఉంటుందని, 14న సీట్ల కేటాయింపు జరుగుతుందని, 15 నుండి 23 వరకు విద్యార్థులు ఆన్లైన్లో సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేయాలని దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ కే భాస్కర్ తెలిపారు. అలాగే రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే కళాశాలలో ఏర్పాటుచేసిన దోస్త్ జిల్లా హెల్ప్ లైన్ సెంటర్ ను సంప్రదించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అయోధ్య రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ మధుసూదన్, డాక్టర్ జయంతి, డాక్టర్ అంజన, డాక్టర్ నవత, వై ఎల్ ఎన్ రెడ్డి, లక్ష్మణ్, దోస్త్ టెక్నికల్ అసిస్టెంట్ మహేష్ మరియు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి చేయూత

చట్టం భీంగల్ : భీంగల్ పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబానికి సోమవారం మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ చైర్ పర్సన్ బోదిరే నాగమణి స్వామి నెలకు సరిపడా 25 కేజీల బియ్యం పప్పు దినుసులు మరియు నూనె చక్కెర వంటి నిత్యవసర వస్తువులను వారి సొంత డబ్బులతో వారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి మున్సిపల్ చైర్ పర్సన్ వారి సొంత డబ్బులతో నిత్యవసర వస్తువులు ఇవ్వడం మాకు చాలా సంతోషంగా ఉందని ఆ కుటుంబ సభ్యులు అన్నారు. నిరుపేదలమైన మాకు వారు వస్తువులు కొనియడంతో జీవనం గడుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా వారు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి బాసటగా నిలిచిన బీజేపీ మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్

చట్టం శంకరపట్నం : మండలంలోని కేశవపట్నం గ్రామానికి చెందిన నిరుపేద ఎల్కపెల్లి యాకూబ్ ఆదివారం అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే బీజేపీ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ ఎనుగుల అనిల్ సోమవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన ఆయన, దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం తన వంతుగా రూ.5,000 ఆర్థిక సహాయం అందించారు. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన అనిల్ చర్యను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొజ్జ కోటిలింగం, గూళ్ళ రాజు, బొజ్జ సాయి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ కార్మికులకు సంక్షేమ భరోసా

లేబర్ కార్డు తప్పనిసరి: అధికారి ఇబ్రహీం జుబేర్

చట్టం న్యూస్ బీర్కూర్ (బాన్సువాడ) : బాన్సువాడ పట్టణంలో భవన మరియు ఇతర నిర్మాణ రంగంలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడు తప్పనిసరిగా లేబర్ కార్డు నమోదు చేసుకోవాలని సహాయ కార్మిక శాఖ అధికారి ఇబ్రహీం జుబేర్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని వీక్లీ మార్కెట్ ప్రాంతంలో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించిన ఆయన, అక్కడ పని చేస్తున్న కార్మికులతో ప్రత్యక్షంగా మాట్లాడి లేబర్ కార్డు ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. లేబర్ కార్డు కలిగిన వారికి ప్రసూతి సహాయం, వివాహ కానుకల రూపంలో ఆర్థిక సహాయం లభించడమే కాకుండా, సహజ మరణం లేదా ప్రమాదవశాత్తు మరణించిన సందర్భంలో నామినీలకు ఆర్థిక భద్రత కల్పించే బెనిఫిట్స్ అందిస్తామని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న స్థానిక కార్మికులతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ ఉపాధి పొందుతున్న కార్మికులు కూడా లేబర్ కార్డు తీసుకోవడం ద్వారా ఈ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందవచ్చని ఆయన సూచించారు. కార్మికుల భవిష్యత్ భద్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ వెంటనే నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సతీష్ రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాస్ రాములు, మేస్త్రి సంఘం స్థానిక నాయకుడు గడ్డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రామగుండంలో ట్రాఫిక్ భద్రతకు కఠిన చర్యలు – సూచన బోర్డుల ఏర్పాటు

చట్టం, రామగుండం : స్థానిక ఎఫ్‌సీఐ ఎక్స్ రోడ్ నుండి ఆర్ఎఫ్‌సీఎల్‌కు వెళ్లే మార్గంలో ట్రాఫిక్ భద్రతను పెంపొందించేందుకు కీలక చర్యలు చేపట్టారు. ఇటీవల ప్రగతి నగర్ వద్ద జరిగిన ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించిన ట్రాఫిక్ సిఐ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ట్రాఫిక్‌కు సంబంధించిన హెచ్చరిక సూచన బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వాహనదారులకు పలు సూచనలు జారీ చేశారు. ముఖ్యంగా టూ వీలర్ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అతివేగంగా వాహనాలు నడపవద్దని సూచించారు. ఫోర్ వీలర్ వాహనదారులు సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరి అని తెలిపారు. వాహనాలకు సంబంధించిన అవసరమైన పత్రాలు ఎప్పుడూ వెంట ఉంచుకోవాలని, మద్యం సేవించి వాహనం నడపడం పూర్తిగా నిషేధమని హెచ్చరించారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించి ప్రమాదాలను నివారించడంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ జి. హరి శేఖర్‌తో పాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ డెవలప్మెంట్ ఆఫీసర్ రవీందర్ ను కలిసిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మెంబర్స్



చట్టం పెద్దపల్లి : పెద్దపల్లి జిల్లాలో కలెక్టర్ సమక్షంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సమావేశం నిర్వహించాలని ఈ కార్యక్రమానికి పెద్దపెల్లి జిల్లా మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్పు పెద్దపెల్లి జిల్లా ఎమ్మెల్యే విజయ రమణరావు రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్, సి పి డిసిపి, ఏసిపి, ఆర్డీవో, ఎమ్మార్వో డిఇఓ పెద్దపెల్లి జిల్లా అధికారులు సమావేశంలో హాజరు అయ్యేవిధంగా చూడాలని పెద్దపెల్లి జిల్లాలో ఎస్సీ ఎస్టీలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆ సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారుల సమక్షంలో చర్చించాలని త్వరితగతిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలని పెద్దపల్లి జిల్లా ఎస్సీ ఎస్టీ డెవలప్మెంట్ ఆఫీసర్ రవీందర్ ని కోరిన ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కవ్వంపెల్లి సతీష్, దాపూ రమేష్, ఇరుగురలా భాగ్యలక్ష్మి, ప్రభాకర్, పర్వ విజయ్ లు కోరారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

చట్టం, నిర్మల్ ప్రతినిధి : వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం సారంగాపూర్ మండలం ఆలూరు గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. వరి ధాన్యం కొనుగోలు తీరును ఆయన పరిశీలించారు. కొనుగోలుకు సంబంధించి అన్ని రకాల రిజిస్టర్లను తనిఖీ చేశారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతూ, ధాన్యం అమ్మేందుకు వచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, రైతులకు త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. తగినన్ని గన్నిసంచులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. నిర్ణీత తేమశాతానికి రాగానే ధాన్యం తూకం వేసి, వెంటనే వరి ధాన్యాన్ని తరలించాలన్నారు. అధిక ఉష్ణోగ్రతల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆటోమేటిక్ ప్యాడి క్లీనింగ్ యంత్రం పనితీరును పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ, ప్రతి రైతు తమ ధాన్యాన్ని శుభ్రపరచి మాత్రమే తూకానికి ఇవ్వాలన్నారు. ఇలా చేస్తే రైతులు నష్టపోకుండా ఉంటారని వివరించారు. వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిఎం సివిల్ సప్లయిస్ సుధాకర్, తహసిల్దార్ విజయ కాంతారావు, ఎంపీడీవో లక్ష్మీ కాంతరావు, సర్పంచ్ ఈర్ల చిన్నయ్య, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తోడ్పడుతాను పాడి కల్పనా దేవి

హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పాడి కల్పనా దేవి నియామకం..

చట్టం / పరకాల ; హనుమకొండ జిల్లా నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామానికి చెందిన పరకాల మాజీ ఎంపీపీ, మరియు మాజీ జడ్పీటీసీ శ్రీమతి పాడి కల్పనా దేవి ని కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఆదివారం టీ పీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యుల జాబితాను విడుదల చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా పాడి కల్పనా దేవి ని నియమించారు. తన నియామకానికి సహకరించిన హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రాంరెడ్డి రెడ్డి , పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పాడి కల్పనా దేవి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులను సమన్వయపరచుకుంటూ పార్టీ పటిష్టతకు మరింత ప్రయత్నం చేస్తానని సూచించారు.ప్రభుత్వ చేపదుతున్న పథకాలను, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి పార్టీ పరంగా తీసుకువెళ్లడానికి కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.

లింగంపేట్‌లో టిడిపి మండల అధ్యక్షుడిగా విశ్వేశ్వర శర్మ ఎన్నిక

చట్టం న్యూస్, లింగంపేట్ : తెలుగుదేశం పార్టీ మండల శాఖకు నూతన అధ్యక్షుడిగా మెంగవరం విశ్వేశ్వర శర్మను ఎన్నుకున్నట్లు పార్టీ సీనియర్ నాయకుడు భీమ్రావు తెలిపారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మండల స్థాయి నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మండల కార్యవర్గంలో ఉపాధ్యక్షుడిగా బందారు వెంకటరెడ్డి, జనరల్ సెక్రటరీగా కమ్మరి కృష్ణ, కార్యదర్శిగా వడ్ల నర్సింలు, సలహాదారులుగా వడ్ల తిరుపతి, కోశాధికారిగా తిరుమల కిషన్‌ను ఎంపిక చేశారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా జగ్గా నాయక్, బొనగిరి నరసింహులు తదితరులను ఎన్నుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా మండల యూత్ కమిటీని కూడా ఏర్పాటు చేశారు. యూత్ అధ్యక్షుడిగా బొనగిరి సాయిబాబు, ఉపాధ్యక్షులుగా మఠం కాశీరాం, కొరివి పెద్దరాజులు, జనరల్ సెక్రటరీగా బంగ్లా సాయిలు, కోశాధికారిగా కర్రోడ రమేష్, సలహాదారులుగా శంకర్, రామకృష్ణలను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులకు పార్టీ కార్యకర్తలు, స్థానికులు అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన నూక సురేష్ కుమార్

చట్టం / పరకాల ; గత కొన్ని రోజులుగా ఎండ తీవ్రత విపరీతంగా పెరగడంతో, మార్కెట్ కు వచ్చే ప్రజలు, వాహ నదారులు వడదెబ్బకు గురికాకుండా ఉండాలనే ఉద్దేశంతో పరకాల పట్ట ణంలోని అంగడి బజారు సమీపంలో సాయి గీత కిరాణం యజమాని నూక సురేష్ కుమార్ స్వచ్ఛందంగా మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

జొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని తాసిల్దార్ కు వినతిపత్రం

చట్టం డోంగ్లీ; కామారెడ్డి జిల్లా డోంగ్లీ మండల కేంద్రంలో జొన్న పంట కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని, రైతులు సోమవారం తహశీల్దార్ రంజిత్ కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సంవత్సరం వానకాలం సీజన్లో రైతులు పెద్ద ఎత్తున జొన్న పంట సాగు చేశారు. జొన్న సాగు వివరాలు మొత్తం సాగు విస్తీర్ణం1325 ఎకరాలు అంచనా దిగుబడి 2650 టన్నులు ప్రస్తుతం మా మండలంలో జొన్న కొనుగోలు కేంద్రం లేని కారణంగా, రైతులు తమ పంటను అమ్ముకోవడానికి మద్నూర్ మార్కెట్ కమిటీకి తీసుకెళ్లాల్సి వస్తోంది. దీనివల్ల రైతులపై అదనంగా సుమారు రూ. 53,00,000/ (అక్షరాల యాభై మూడు లక్షల రూపాయలు) రవాణా ఖర్చు, హమాలీ చార్జీలు, సమయం వృథా రూపంలో భారం పడుతోంది. చిన్న, సన్నకారు రైతులకు ఇది చాలా కష్టంగా ఉంది. దూర ప్రాంతాలకు పంట తరలించే క్రమంలో నష్టాలు కూడా వస్తున్నాయి. కావున, తమరు దయచేసి మా రైతుల సమస్యను, ఆర్థిక భారాన్ని దృష్టిలో ఉంచుకొని డోంగ్లీలోనే ప్రభుత్వం జొన్న కొనుగోలు కేంద్రం వెంటనే ఏర్పాటు చేయించి రైతులను ఆదుకోవాల్సిందిగా రైతులు తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు

విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్యే

చట్టం ఆర్మూర్: ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో సోమవారం రోజు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, స్వగృహంలో ఇటీవల పదవ తరగతి ఫలితాల్లో జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ ఆర్మూర్ లో చదువుతున్న మర్రి శ్రీనిధి, తండ్రి పేరు మర్రి రాజు, ఎన్టీఆర్ కాలనీ ఆర్మూర్ కు చెందిన విద్యార్థిని 548/600 మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా, మండల స్థాయిలో సెకండ్ వచ్చినందుకు శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేసిన ఎమ్మెల్యే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టూడెంట్స్ విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయురాలు వనజ రెడ్డిని, ఉపాధ్యాయ బృందానికి, తోటి విద్యార్థుల సహకారంతోనే మర్రి శ్రీనిధి విజయం సాధించింది అని కొనియాడారు. విద్యార్థిని తల్లిదండ్రులను అభినందించారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన మైనారిటీ విద్యార్థుల కు సన్మానం



చట్టం రామకృష్ణాపూర్ (మంచిర్యాల): జిల్లాలో ని మైనారిటీ రెసిడెన్సియల్ స్కూల్స్ లలో 10వ తరగతి, ఇంటర్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మంచిర్యాల కలెక్టరేట్ లో మంచిర్యాల అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య సోమవారం విద్యార్థులకు సన్మానం చేశారు, ఈ సందర్భంగా ప్రభుత్వం మైనారిటీ విద్యార్థులకు కల్పించే ఈ అవకాశాలు వినియోగించుకొని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అధికారి నీరటి రాజేశ్వరి) (ఆసిఫాబాద్) మంచిర్యాల జిల్లా షాగుప్త ఫిర్దోస్, అకాడమిక్ కోర్డినేటర్ MD.రిజ్వాన్, విజిలెన్స్ ఆఫీసర్ MD. తాహేరుద్దీన్, చెన్నూర్ స్కూల్ ప్రిన్సిపాల్ B.గోపి, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ B. సమ్మయ్య, బెల్లంపల్లి ప్రిన్సిపాల్ MD.నీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతుల వారోత్సవం

చట్టం జుక్కల్; కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం నాగుల్గావ్ రైతు వేదిక వేదికలో సోమవారం రోజు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నేల ఆరోగ్య పరిరక్షణ, సమగ్ర ఎరువుల యాజమాన్యం, మట్టి నమూనా సేకరణ , మట్టి నమూనా సేకరించే విధానం పైన డిమాంస్ట్రేషన్, ఫార్మేర్ రిజిస్ట్రీ, నిగ్రాని సమితి ,వేసవి దుక్కులు వాటి ప్రాముఖ్యత, వానాకాలం సాగు కు అనువైన వరి వంగడాలు మొదలగు అన్ని విషయాల మీద రైతు సోదరులకు వ్యవసాయ విస్తరణ అధికారి సతీష్ చిద్రవార్ సవివరంగా చెప్పడం జరిగింది. రైతులు నేల ఆరోగ్యం పైన దృష్టి పెట్టాలని, రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించాలని వివరించడం జరిగింది. రసాయనిక ఎరువులు తో పాటు జీవన ఎరువులు అయిన అజటో బాక్టర్, సూడో మోనాస్, ఫాస్ఫరస్ సలబులైజింగ్ బ్యాక్టీరియా వాడడం వల్ల రసాయనిక ఎరువుల వాడకం ను తగ్గించి నేల ఆరోగ్యం కాపుడుకోవచ్చు అదేవిధంగా పర్యావరణ కాలుష్యం తగ్గించవచ్చు అని వివరించడం జరిగింది. ఎరువుల యాజమాన్యం మరియు బ్లాక్ మార్కెట్ అవ్వకుండా గ్రామ స్థాయిలో నిగ్రాని సమితి ఏర్పాటు చేసుకోవడం జరిగింది. వేసవిలో లోతైన దుక్కులు దున్నుకోవడం ద్వారా నీరు ఇంకే సామర్థ్యం పెరుగును,నేల గుల్లగా అవును,హానికర పురుగుల యొక్క ప్యూపా దశలు పైకి వచ్చి ఎండకు నశించడం వల్ల పురుగు మందుల వాడకం తగ్గించ వచ్చు అని రైతులకు వివరించడం జరిగింది. అదేవిధంగా మట్టి పరీక్ష ఆధారంగా ఎరువుల వాడడం వల్ల కూడా నేల ఆరోగ్యం ను కాపాడవచ్చు అని వివరించడం జరిగింది. మట్టి శాంపిల్ తీసుకునే విధానం మీద ప్రకాష్ స్వామి చేసులో డిమాంస్ట్రేషన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునంద విజయ్ పటేల్ ,ఉప సర్పంచ్ అమృత్ గోండ , పంచాయతీ సెక్రటరీ లింగురం సార్ ,పాత సర్పంచ్ అనిల్ , అశోక్ పటేల్ , కేశవ్ పటేల్ , సంతోష్ , వీరేశం గారు,ప్రకాష్ స్వామి, రాగోబ శ్రీనివాస్ మరియు క్లస్టర్ లో ఉన్న నాలుగు గ్రామాల రైతు సోదరులు పాల్గొనడం జరిగింది.

నిజామాబాద్‌లో భద్రతపై పోలీసుల సమన్వయ సమావేశం

చట్టం నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్‌లో బ్యాంకులు, బంగారు దుకాణాలు, ఏటీఎం కేంద్రాలు, ఫైనాన్షియర్ల భద్రతపై పోలీసులు కీలక చర్యలు చేపట్టారు. కరీంనగర్ జిల్లాలో ఇటీవల జరిగిన బంగారు దుకాణ దొంగతనం నేపథ్యంలో, నగరంలో భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లాలో జాతీయ రహదారి 44 మరియు మహారాష్ట్ర సరిహద్దు ఉన్నందున నేరస్తులు సులభంగా రాకపోకలు సాగించే అవకాశముందని, అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నగరంలో పెరుగుతున్న ఆర్థిక లావాదేవీలు, బంగారం కొనుగోలు -అమ్మకాల నేపథ్యంలో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని తెలిపారు. బ్యాంకులు, జువెలరీ షాపుల్లో సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేయడం, అలారం వ్యవస్థలు ఏర్పాటు చేయడం, సెక్యూరిటీ గార్డులను నియమించడం వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. రాత్రి వేళల్లో పహారా మరింత బలోపేతం చేయడం, నగదు మరియు బంగారం రవాణా సమయంలో అదనపు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు జారీ చేశారు. భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. సమావేశంలో పాల్గొన్న బ్యాంకు మేనేజర్లు, దుకాణ యజమానులు పోలీస్ శాఖతో సమన్వయంగా పనిచేసి భద్రతను మెరుగుపరచడానికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సమావేశం ద్వారా నగరంలో చోరీలు, దోపిడీలు నివారించేందుకు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఏసిపి ప్రకాష్, టౌన్ సిఐ శ్రీనివాసరాజ్, వన్ టౌన్ ఎస్హెచ్ఓ రఘుపతి, రూరల్ సిఐ సతీష్ కుమార్, సిసిఆర్బి సిఐ అంజయ్య, లీడ్ బ్యాంకు మేనేజర్ సునీల్ కుమార్, గోల్డ్ అండ్ సిల్వర్ అసోసియేషన్ ప్రతినిధులు, ఏటీఎం సెంటర్ మరియు ఫైనాన్స్ అధికారులు పాల్గొన్నారు.

నామాపూర్ గ్రామంలో బీసీ సాధికారిక సంఘం కమిటీ ఏర్పాటు



చట్టం ముస్తాబాద్ : బీసీ సాధికారిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య ఆదేశాలు, ఉత్తర తెలంగాణ జిల్లాల అధ్యక్షుడు పొలాస నరేందర్ మార్గదర్శకత్వం లో, బీసీ స్టేట్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెంగాని మనోహర్ సూచనల మేరకు ముస్తాబాద్ మండలం లోని నామాపూర్ గ్రామంలో బీసీ సాధికారిక సంఘం గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. గ్రామ అధ్యక్షుడిగా శివరాత్రి రాజును నియమించారు. ఈ కమిటీలో గ్రామ ఉపాధ్యక్షుడిగా గుండవేని కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఆకారం బాలచంద్రం, కార్యదర్శిగా దీకొండ దశరథ్, ప్రచార కార్యదర్శిగా పిల్లి బాబు, కోశాధికారిగా కంచర్ల రామచంద్రం, ఇన్‌చార్జిగా బండి పెల్లి నవీన్‌ను నియమించారు. కార్యవర్గ సభ్యులుగా పోతారని నవీన్, రాజు నవీన్, సుధాకర్, భూమయ్య, గోపాల్, ఎల్లయ్య, నరేష్, సతీష్, నవీన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నామాపూర్ గ్రామ ఉపసర్పంచ్ తాడేపు కొమరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీ హక్కుల సాధన కోసం కులాల ఐక్యత అవసరమని, పార్టీలకు అతీతంగా కలిసి పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బీసీ వర్గాల ఆత్మగౌరవం కోసం ఎప్పటికప్పుడు ఉద్యమాలు కొనసాగిస్తామని తెలిపారు.మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సుద్దాల దేవయ్య మాట్లాడుతూ ముస్తాబాద్ మండలంలోని అన్ని గ్రామాల్లో కమిటీలను ఏర్పాటు చేసి, బీసీ సంఘాలను బలోపేతం చేస్తామని తెలిపారు. అలాగే విద్యార్థులు, యువత, కార్మికులు, కర్షకులు, సోషల్ మీడియా విభాగాల్లో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి మండల వ్యాప్తంగా బీసీల అభ్యున్నతికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



చట్టం ఆర్మూర్: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని కావున ప్రైవేట్ స్కూలు మోజులో పడకుండా తప్పనిసరిగా మనందరం మన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి, మన ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకుందామని చేపూర్ సర్పంచ్ సారంగి శాంతి కుమార్ పేర్కొన్నారు. సోమవారం రోజు ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో జరిపిన బడి బాట కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ కూలీలతో సమావేశమై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చేతనకుమారి, ఉప సర్పంచ్ చరణ్, ఉపాధ్యాయులు సంగెం అశోక్, రవి, గంగాధర్ లింభాద్రి, విక్రమ్, వనజ, మనీష్, గ్రామస్తులు పాల్గొన్నారు

ఐలాపూర్ లో ఘనంగా కుస్తుల పోటీలు

ఆసక్తిగా తిలకించిన ప్రజలు

చట్టం లింగంపేట్ : లింగంపేట్ మండలంలోని ఐలాపూర్ గ్రామంలో గల దుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద సోమవారం గ్రామస్తులు ఘనంగా కుస్తుల పోటీలు నిర్వహిం నిర్వహించినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐలాపూర్ లో జరిగిన కుస్తీ పోటీలకు సుదూర ప్రాంతాల నుండి మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుండి మల్లయోధులు కుస్తీ పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. కుస్తీ పోటీలో గోపాల్ సిద్ధగుట్ట అర్ధతులం వెండి, గత నందు గంగాధర్ అంతాపూర్ తులం వెండి, గజానంద్ జావద్ మహారాష్ట్ర కుస్తీ కారుడు తులం ధర వెండి కడియాల కుస్తీ విజేయతలు గా నిలిచారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మన్నే రాజయ్య ఉప సర్పంచ్ సంజీవులు, ఆలయ కమిటీ సభ్యులు దుర్గారెడ్డి, పెద్దోళ్ల పోచయ్య, శ్రీనివాస్ రెడ్డి, బీమా గౌడ్, మేకల రాములు, స్వామి, సత్యం, గ్రామ వార్డ్ మెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పరకాల ఎక్సైజ్ స్టేషన్ లో వాహనాల వేలం

చట్టం /పరకాల: పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన వాహనాలను వరంగల్ రూరల్ ఆదేశానుసారం బుధవారం 652026 ఉదయం 9 గంటలకు వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ తాతాజీ తెలిపారు. ఈ వేలంలో పాల్గొనదలచిన వారు ఆయా వాహనాల అప్సెట్ ధరలో 50 శాతం మొత్తాన్ని డిపాజిట్ గా చెల్లించి పాల్గొనవచ్చునన్నారు.

పదవితో బాధ్యతలు మరింత పెరిగాయి

ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులకు ప్రత్యేక కృతజ్ఞతలు బుర్ర దేవేందర్ గౌడ్

చట్టం / పరకాల ; జిల్లా కాంగ్రెస్ కమిటీలో ప్రధాన కార్యదర్శిగా నియమించడంపై డీసీసీ ప్రధాన కార్యదర్శి బుర్ర దేవేందర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇనగాల వెంకటరామిరెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు కష్టపడి పనిచేసే నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తుందని పేర్కొన్నారు. పార్టీ బలోపేతం కోసం నిబద్ధతతో పనిచేసిన వారిని ప్రోత్సహించే సంప్రదాయం కాంగ్రెస్‌కే సాధ్యమని అన్నారు. తనకు అప్పగించిన ఈ బాధ్యతను గౌరవంగా స్వీకరిస్తూ పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని స్పష్టం చేశారు.జిల్లాలో కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ వేదికగా నిరంతరం పోరాడతానని తెలిపారు. పార్టీ ఆశయాలు, సంక్షేమ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడూ తనకు అండగా నిలిచారని, వారి సహకారంతోనే ఈ స్థాయికి చేరుకున్నానని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో అందరినీ కలుపుకొని పార్టీ విజయానికి కృషి చేస్తానని బుర్ర దేవేందర్ గౌడ్ తెలిపారు.

ఆర్డీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం

చట్టం /హనుమకొండ: ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేస్తూ డివిజనల్ స్థాయిలో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించడంతో హనుమకొండ జిల్లాలోని హనుమకొండ, పరకాల ఆర్డీఓ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. హనుమకొండ రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీవో రాథోడ్ రమేష్, పరకాల రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీవో డాక్టర్ కన్నం నారాయణ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. హనుమకొండ ఆర్డీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమానికి 10 దరఖాస్తులు అందగా, పరకాల ఆర్డీవో కార్యాలయంలో 27 అర్జీలు ప్రజల నుండి స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవోలతోపాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైతు సంగ్రామ సదస్సు ఏర్పాట్ల పరిశీలన

చట్టం /పరకాల ; ఈ నెల 6న వరంగల్‌లో జరగనున్న రైతు సంగ్రామ సదస్సుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరుకానున్న నేపథ్యంలో, నేడు సభాస్థలిలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తదితర నాయకులతో కలిసి ఏర్పాట్లను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరిశీలించారు.

మూడు రాష్ట్రాల ఘనవిజయంతో అంబరాన్ని అంటిన బీజేపీ నేతల సంబరాలు

చట్టం న్యూస్ లింగంపేట్ : దేశంలో జరిగిన ఐదు రాష్ట్రాల్లోని అసెంబ్లీ ఎన్నికల్లో పశ్చిమబెంగాల్, అస్సాం, పుదుచ్చేరి మూడు రాష్ట్రాలలో బిజెపి ఘనవిజయం సాధించడంతో లింగంపేట్ బీజేపీ మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ నేతలు కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో టపాసులు కాల్చి, మిఠాయిలుపంపిణి చేసి అంబరాన్ని అంటిన సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా బొల్లారం క్రాంతికుమార్ మాట్లాడుతు పశ్చిమ బెంగాల్ లో నియంత లాంటి మమతా బెనర్జీ లాంటి తృణముల్ కాంగ్రెస్ పార్టీని ఓడించి దేశంలో బిజెపి యొక్క విజయ దుందుభిని మరియు ప్రజల పక్షపాతిగా బిజెపి బెంగాల్ విజయంతో ఎదురులేని పార్టీగా దేశంలో మరియు ప్రజల్లో పేరు తెచ్చుకున్నదన్నారు. రానున్న రోజుల్లో ఈ మూడు రాష్ట్రాల విజయమే కాకుండా దక్షణాది రాష్ట్రాల్లో కర్ణాటక, తెలంగాణ లో కూడా విజయదుందిబి మోగిస్తామని ప్రజలు బిజెపి పై చూపిస్తున్నటువంటి ప్రేమ ఏనలేనిదని ప్రజల పార్టీగా బిజెపి అవతరించిందని మూడు రాష్ట్రాల విజయం బిజెపి కార్యకర్తల్లో ఉత్సాహం నింపిందన్నారు. ఇంకా ఉత్సాహంగా పార్టీ కోసం పనిచేస్తూ అహర్నిశలు తెలంగాణలో అధికారంలోకి రావడానికి కృషి చేస్తామని దేశంలో మరియు ప్రపంచంలో మోడీ నామస్మరణ ప్రపంచంలోనే అతిపెద్ద కార్యకర్తలు కలిగినటువంటి పార్టీ భారతీయ జనతా పార్టీ అని ఇక భారతీయ జనతా పార్టీని గద్దె దించడం ఎవరి తరం కాదని తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఈ యొక్క ఎన్నికల రిజల్ట్ చూసి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గుబులు పుట్టిందని రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా కాంగ్రెస్ కి ప్రత్యామ్నాయం బిజెపి అవుతుందని దేశం నుండి కాంగ్రెస్ పార్టీని పూర్తిగా నామరూపాలు లేకుండా చేస్తామని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జక్కని దత్తు రాములు, బీజేవైఎం మండల అధ్యక్షులు రజనీకాంత్, పట్టణ అధ్యక్షులు నరేష్ భగవాన్, బిజెపి సీనియర్ నాయకులు శివయ్య, నవీన్ కుమార్, దాసరి అనిల్, మోతే మల్లయ్య, రాజారాం తల్వార్ సాయిలు, పారి పల్లి సంతోష్ కుమార్, లక్ష్మణ్ నాయక్, కోలా అల్లూరి, శెట్పల్లి సత్యం రాజారామ్ రమేష్, జయరాం నాయక్, గణేష్ నాయక్, బోనాల్ రవి బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి

చట్టం ఆర్మూర్: నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం రోజు సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ విభాగ స్థాయి అధికారులు అందరూ హాజరై పాల్గొన్నారు. ఈరోజు ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలకు సంబంధించిన మొత్తం 4 వినతిపత్రాలు స్వీకరించబడినవి. అందిన వినతులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించబడతాయని సబ్ కలెక్టర్ హామీ ఇచ్చారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

ప్రపంచ ఆస్తమా దినోత్సవం 2026 : ప్రతి రోగికి ఇన్హేలర్లు అందుబాటులోకి తేవాలి

అవగాహనతోనే ఆస్తమా నియంత్రణ సాధ్యం: డా. రమేశ్వర్, డా. మోహన్

(**చట్టం నిజామాబాద్**) ప్రతి సంవత్సరం మే నెల మొదటి మంగళవారం నిర్వహించే ప్రపంచ ఆస్తమా దినోత్సవం సందర్భంగా ఈ ఏడాది కూడా ఆస్తమా వ్యాధిపై అవగాహన పెంపుదలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ సందర్భంగా వైద్య నిపుణులు ఆస్తమా నియంత్రణలో సరైన చికిత్సతో పాటు ప్రజల్లో అవగాహన చాలా కీలకమని సూచిస్తున్నారు. ఈ సంవత్సరం థీమ్‌గా "ఆస్తమా ఉన్న ప్రతి ఒక్కరికి యాంటీఇన్ఫ్లమేటరీ ఇన్హేలర్లు అందుబాటులోకి తేవడం ఇప్పటికీ అత్యవసరం" అనే అంశాన్ని ప్రతిపాదించారు. ఆస్తమా బాధితులందరికీ తగిన చికిత్స అందుబాటులో ఉండాల్సిన అవసరాన్ని ఇది సూచిస్తోంది. ఈ నేపథ్యంలో నిజామాబాద్‌కు చెందిన శ్రీ విష్ణు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డా. రమేశ్వర్ మాట్లాడుతూ, ఆస్తమా అనేది ఊపిరితిత్తులకు సంబంధించిన దీర్ఘకాలిక వ్యాధి అయినప్పటికీ, సరైన చికిత్సతో పూర్తిగా నియంత్రణలో ఉంచుకోవచ్చని తెలిపారు. ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా మొదటి లక్షణాలు కనిపించినప్పుడే వైద్యులను సంప్రదించడం అవసరమన్నారు. ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డా. మోహన్ వివరించిన ప్రకారం, ఆస్తమా ప్రధానంగా అలెర్జీ కారణాల వల్ల వస్తుంది. జన్యు లక్షణాలు, దుమ్ము, కాలుష్యం, పెంపుడు జంతువులు, చల్లని గాలి వంటి అంశాలు ఈ వ్యాధిని ప్రేరేపిస్తాయి. ఆయాసం, దగ్గు, శ్వాసలో ఇబ్బంది, ఛాతిలో బిగుతు, శ్వాస తీసుకునే సమయంలో శబ్దం రావడం వంటి లక్షణాలు సాధారణంగా కనిపిస్తాయని చెప్పారు. ఆస్తమా నిర్ధారణకు ఛాతి ఎక్స్‌రే, లంగ్ ఫంక్షన్ టెస్ట్ (PFT), అలెర్జీ పరీక్షలు వంటి విధానాలు ఉపయోగిస్తారని తెలిపారు. చికిత్సలో భాగంగా డాక్టర్ సూచించిన విధంగా ఇన్హేలర్లను క్రమం తప్పకుండా వాడటం, మందులు సమయానికి తీసుకోవడం, అలెర్జీకి కారణమయ్యే అంశాల నుండి దూరంగా ఉండటం ముఖ్యమని సూచించారు. అదనంగా శ్వాస వ్యాయామాలు, యోగ, ప్రాణాయామం వంటి పద్ధతులు ఆస్తమా నియంత్రణలో సహాయపడతాయని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఫ్లూ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా శ్వాసకోశ సంబంధిత ఇన్ఫెక్షన్లను తగ్గించుకోవచ్చని తెలిపారు. ప్రజల్లో సరైన అవగాహన పెరిగితే ఆస్తమాను సమర్థవంతంగా నియంత్రించవచ్చని, సరైన చికిత్సతో సాధారణ జీవితం గడపవచ్చని వైద్యులు స్పష్టం చేశారు.

మందు బాబులకు జరిమానా

చట్టం ఆర్మూర్: ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో ఆదివారం రోజు ఆర్మూర్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిఐ పి. సత్యనారాయణ గౌడ్, ఆధ్వర్యంలో టౌన్ లో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ఎన్ఫోర్స్మెంట్ నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన 5 గురినీ సోమవారం రోజు కోర్టులో హాజరు పరచగా ఒక్కొక్కరికి పదివేల చొప్పున మొత్తం 50000/ రూపాయల జరిమానా హానరబుల్ జెఎఫ్సిఎం మేజిస్ట్రేట్ సరళ రాణి, విధించారని ఆర్మూర్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిఐ పి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఆర్మూర్ కు నూతన కమిషనర్



చట్టం ఆర్మూర్: నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం నూతన కమిషనర్ గా శ్రీహరి రాజు సోమవారం రోజు బాధ్యతల స్వీకరించారు. ఆర్మూర్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహించిన ఉమామహేశ్వరరావు స్థానంలో ఆయన నూతన కమిషనర్ గా నేడు పదవి బాధ్యతలు స్వీకరించారు.

నూతన కమిషనర్ కు స్వాగతం పలికిన చైర్ పర్సన్

చట్టం ఆర్మూర్: నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం నూతన కమిషనర్ గా శ్రీహరి రాజు సోమవారం రోజు బాధ్యతల స్వీకరించారు. ఆయన కు ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గోనె లహరి రఘు పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికారు.

నూతన కమిషనర్ కు స్వాగతం పలికిన మున్సిపల్ సిబ్బంది



చట్టం ఆర్మూర్: నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం నూతన కమిషనర్ గా శ్రీహరి రాజు సోమవారం రోజు బాధ్యతల స్వీకరించారు. ఆయన కు ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయ అధికారులు పుష్ప గుచ్చం అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, శేఖర్, నరేందర్, ఉమాదేవి, అక్షయ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కునేపల్లి గ్రామాన్ని క్షయ రహిత గ్రామముగా ఎంపిక



చట్టం రెంజల్ : రెంజల్ మండలం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు కూనేపల్లి గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ ఆధ్వర్యంలో ఎం ఎల్ హెచ్ పి ప్రమోదిత, తన సిబ్బందితో క్షయ వ్యాధి నిర్మూలనలో గ్రామంలోని ప్రతి వార్డుకు ప్రచారంలో భాగంగా వైద్య సిబ్బంది నియంత్రణలో అవగాహన కల్పిస్తూ క్షయ వ్యాధి పట్ల వైద్య పరీక్షలు నిర్వహించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. క్షయ వ్యాధి 100% నిర్మూలనలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు చేరవేసిన సమాచారం మేరకు కునేపల్లి గ్రామాన్ని క్షయ రహిత గ్రామముగా ఎంపిక చేపట్టి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. రాజశ్రీ సమక్షంలో స్థానిక గ్రామ సర్పంచ్ ఈరబోయిన మల్లేష్, ఎం ఎల్ హెచ్ పి ప్రమోజిత, లను కలెక్టర్ కార్యాలయం ఆవరణలో జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ప్రశంస పత్రాలు అందజేశారు. స్థానిక గ్రామ సర్పంచ్ వీరబోయిన మల్లేష్ మాట్లాడుతూ వైద్య సిబ్బంది క్షయ వ్యాధి నిర్మూలన చేపట్టి మండల పరిధిలోని కునేపల్లి గ్రామాన్ని క్షయ రహిత గ్రామముగా ఎంపికకు సహకరించిన డాక్టర్. సాహిస్తాఫిర్దోస్, ఎంఎల్ హెచ్పి ప్రమోజిత, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలకను గ్రామ సర్పంచ్ వీరబోయిన మల్లేష్,ఉప సర్పంచ్ మాధగోని శ్రీనివాస్ గౌడ్, శాలువలతో ఘనంగా సన్మాన కార్యక్రమం చేపట్టారు. సన్మానాలు అందుకున్న డాక్టర్. సాహిస్తా పీర్దోస్, ఎం ఎల్ హెచ్ పీ ప్రమోదిత, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ వైద్య సిబ్బంది,ఆశ కార్యకర్తలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విస్తరణ అధికారి కరిపే రవీందర్, సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ వీరబోయిన మల్లేష్, ఉప సర్పంచ్ మాధగోని శ్రీనివాస్ గౌడ్, డాక్టర్. సాహిస్తా ఫిర్దోస్, ఎం ఎల్ హెచ్ పి ప్రమోదిత, గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణ, ఏఎన్ఎం భాగ్య, కళ, అంగన్వాడీ టీచర్ రాధా, ఆశా కార్యకర్తలు ఉమారాణి, రూప, శారద, సువర్ణ, శివరంజని, తదితరులు ఉన్నారు.

కార్మిక క్షేత్రంలో కార్మికోద్యమాలు బలోపేతం చేయాలి: ఏఐటీయూసీ పిలుపు



చట్టం రామగుండం : రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కార్మిక హక్కుల సాధన కోసం కార్మికోద్యమాలను మరింత బలోపేతం చేయాలని ఏఐటీయూసీ నాయకత్వం పిలుపు నిచ్చింది. ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్ సమీపంలోని కృష్ణ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఏఐటీయూసీ రామగుండం నగర సమితి మూడో మహాసభలు ఎర్ర తోరణాలతో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. మహాసభలకు ముందుగా జెండా ఆవిష్కరణ నిర్వహించగా, అమర వీరులకు సంతాపంగా మౌనం పాటించారు. అనంతరం కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. సభలో పాల్గొన్న ముఖ్య అతిథులు కార్మిక వర్గం ఐక్యతతో తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. పారిశ్రామిక ప్రాంతమైన రామగుండంలో సంఘటిత కార్మికులు ఏఐటీయూసీ జెండా కింద ఐక్యంగా నిలిచి పోరాటాలు చేపట్టాలని సూచించారు. కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువస్తున్న విధానాలను ఖండిస్తూ, కార్మిక చట్టాల రద్దుపై కేంద్ర ప్రభుత్వ ఆలోచనలను విరమించుకోవాలని హెచ్చరించారు. కార్మిక వర్గం హక్కులను హరించే ప్రయత్నాలు చేస్తే తీవ్ర ఆందోళనలు తప్పవని పేర్కొన్నారు. ఈనెల 24న సుల్తానాబాద్‌లో నిర్వహించనున్న ఏఐటీయూసీ నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. మహాసభలో నగర సమితి నాయకులు, కార్మిక ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మూడు రాష్ట్రాల్లో బీజేపీ ప్రభంజనం – భైంసాలో సంబరాలు

చట్టం, భైంసా : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారని, మూడు రాష్ట్రాల్లో బీజేపీ ఘన విజయం సాధించడం ఇందుకు నిదర్శనమని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ పేర్కొన్నారు. సోమవారం భైంసాలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో బీజేపీ విజయోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు టపాసులు పేల్చి, మిఠాయిలు పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ వేడుకలో మాట్లాడిన ఎమ్మెల్యే, పశ్చిమ బెంగాల్‌లో ప్రజలు అనుభవించిన అన్యాయ పాలనకు తెరపడిందన్నారు. దేశవ్యాప్తంగా బీజేపీకి పెరుగుతున్న ప్రజాభిమానం రాబోయే ఎన్నికల్లో మరింత స్పష్టంగా కనిపిస్తుందని తెలిపారు. దక్షిణ భారత రాష్ట్రాల్లో కూడా బీజేపీ పట్టు సాధిస్తుందని, ముఖ్యంగా తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో పార్టీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. "సబ్ కా సాథ్, సబ్ కా వికాస్" నినాదంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని, అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వడం వల్లే ఈ ఎన్నికల్లో అఖండ విజయం సాధ్యమైందన్నారు. ఎన్నికల్లో కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా, పట్టణ స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవి తండ్రి బొడ్డు రాజలింగం దశదిన కర్మకు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరు

చట్టం, శివ్వంపేట : మెదక్ జిల్లా శివ్వంపేట మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవి తండ్రి బొడ్డు రాజలింగం పది రోజుల క్రితం అనారోగ్య కారణాలతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆదివారం రవి నివాసంలో బొడ్డు రాజలింగం దశదిన కర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ శాసన సభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే పలువురు ప్రముఖులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ ప్రాంతాలకు చెందిన జర్నలిస్టులు, బంధుమిత్రులు పాల్గొని రవి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారిలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు వై. రమణ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్, జెడ్పీ మాజీ సభ్యుడు మన్సూర్, రాష్ట్ర రవాణా శాఖ కరీంనగర్ రీజినల్ మేనేజర్ బి. రాజు, శివ్వంపేట ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు ఇసుగారి మల్లేష్, ఉపాధ్యక్షుడు నటరాజ్ గౌడ్, సర్పంచ్ బ్యాగరి నరసయ్య, ఉప సర్పంచ్ కొత్తపేట వెంకటేశం గౌడ్, టిక్కదేవమ్మగూడెం సర్పంచ్ లకావత్ తేజస్విని, రాజేందర్ నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ కొత్తపేట యాదగౌడ్, శ్రీశైలం యాదవ్, జర్నలిస్టులు గుండ్లపల్లి రవి, శ్రీనివాస్ రెడ్డి, కొండ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సిబ్బందికి సహాయక సామగ్రి పంపిణీ



చట్టం నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్‌లో ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి అవసరమైన సహాయక సామగ్రి పంపిణీ కార్యక్రమం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించబడింది. వాసవి జనత ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య నాయకత్వం వహించారు. ఎండాకాలం తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విధుల్లో ఉన్న ట్రాఫిక్ సిబ్బందికి కూల్ వాటర్ ఫ్లాస్క్‌లు, ORS ప్యాకెట్లు, మాస్కులు పంపిణీ చేయడం జరిగింది. పోలీస్ కమిషనర్ స్వయంగా సిబ్బందికి ఈ సామగ్రిని అందజేశారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎండాకాలంలో అధిక ఉష్ణోగ్రతల మధ్య విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ఆరోగ్యం అత్యంత ముఖ్యమని తెలిపారు. ప్రజల భద్రత కోసం నిరంతరం కృషి చేస్తున్న సిబ్బంది తగినంత నీరు తాగడం, ORS వినియోగించడం ద్వారా డీహైడ్రేషన్‌కు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వాసవి జనత ఫౌండేషన్ ముందుకు వచ్చి ఈ సామగ్రిని అందించడం అభినందనీయం అని పేర్కొన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సహకార భావాన్ని పెంపొందిస్తాయని, ప్రజలు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ పోలీస్ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, ట్రాఫిక్ సీఐ ప్రసాద్, రిజర్వ్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వినోద్, వాసవి జనత ఫౌండేషన్ సభ్యులు సాయి ప్రసాద్, మేటూరి లక్ష్మణ గుప్తా, గోలి ప్రసాద్, నితిన్ నంగనూరి, కళ్యాణి మోటూరి, బచ్చు సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితునికి నష్టపరిహారం అందజేత

మల్కపల్లి ప్రాజెక్ట్ పనులకు వేగం



చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : మల్కపల్లి ప్రాజెక్ట్ పనులు వేగవంతం కానున్నాయి. భూమిని కోల్పోయి నష్టపరిహారం కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న రైతు దాది దేవయ్యకు పూర్తి పరిహారం అందజేయడంతో గ్రామంలో ఆనందం వ్యక్తమైంది. మల్కపల్లి గ్రామానికి చెందిన దాది దేవయ్య ప్రాజెక్ట్‌లో భాగంగా తన భూమిని కోల్పోయి, గత కొన్ని సంవత్సరాలుగా నష్ట పరిహారం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ సమస్యపై ఇటీవల స్పందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రాజెక్ట్ ప్రాంతాన్ని సందర్శించి, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్‌తో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో దాది దేవయ్య తనకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందలేదని వివరించారు.
ఈ విషయాన్ని గమనించిన వెంటనే అధికారులు రైతు వివరాలను సేకరించి, మిగిలిన పరిహారం త్వరితగతిన చెల్లించాలని ఆదేశాలు జారీ చేశారు. ఆదేశాల మేరకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విచారణ పూర్తి చేసి, మిగిలిన మొత్తాన్ని నిర్ధారించారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆది శ్రీనివాస్ చేతులమీదుగా దాది దేవయ్యకు మిగిలిన నష్టపరిహారం అందజేశారు. సమస్యను త్వరగా పరిష్కరించడంపై రైతు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరిణామంతో మల్కపల్లి ప్రాజెక్ట్ పనులు మరింత వేగం పుంజుకోనున్నాయని అధికారులు తెలిపారు.

రైతు వేదికలో రైతు వారోత్సవాలు ప్రారంభం

ఆధునిక సాంకేతికతతో ఖర్చులు తగ్గించి దిగుబడులు పెంచాలి



చట్టం న్యూస్ కొల్చారం : మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులకు ఆధునాతన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పిస్తూ రైతు వారోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా పైతర రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల శాఖ అధ్యక్షుడు రవితేజ రెడ్డి పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతను వినియోగించడం ద్వారా పెట్టుబడి ఖర్చులు తగ్గడమే కాకుండా దిగుబడులు పెరుగుతాయని పేర్కొన్నారు. రైతులు సాంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పామాయిల్ సాగు ప్రాధాన్యతను వివరించిన ఆయన, పామ్ ఆయిల్ తోటల్లో అంతర పంటల సాగు ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ అంశంపై రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించి పామాయిల్ సాగును ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు రైతులకు భూసార పరీక్షల ప్రాముఖ్యతను వివరించి, పరీక్షా నివేదికలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తుక్కాపూర్ సర్పంచ్ ఆంజనేయులు, మాజీ సర్పంచులు భాను ప్రకాష్ రెడ్డి, ఎల్లయ్య, ఉపసర్పంచ్ ఆరె రవీందర్, జీపిఓ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ శ్రమ శక్తి అవార్డు గ్రహీత అరెపెల్లి శ్రీనివాస్‌కు ఘన సన్మానం



చట్టం రామగుండం : మే డే 2026 సందర్భంగా పర్సనల్ డిపార్ట్‌మెంట్, ఆర్‌జి1 విభాగంలో స్విమ్మింగ్ కోచ్‌గా విధులు నిర్వహిస్తున్న అరెపెల్లి శ్రీనివాస్‌కు ప్రతిష్ఠాత్మక "శ్రమ శక్తి అవార్డు" లభించింది. మే 1న కార్మిక దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు.ఈ నేపథ్యంలో శనివారం ఉదయం పర్సనల్ డిపార్ట్‌మెంట్ కార్యాలయంలో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీనివాస్ క్రీడా రంగంలో చూపుతున్న అంకితభావం సంస్థకు మంచి పేరు తీసుకువచ్చిందని, ఉద్యోగుల శారీరక దారుఢ్యానికి మరియు సంక్షేమానికి చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. శ్రమ శక్తి అవార్డు ఆయన కృషికి తగిన గుర్తింపని తెలిపారు. అవార్డు గ్రహీత అరెపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ గౌరవానికి యాజమాన్యానికి మరియు తోటి ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా సంస్థ అభివృద్ధికి తన వంతు కృషి కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పర్సనల్ మేనేజర్ నాగుల వేణు, సీనియర్ పివోలు హనుమంతరావు, ఫిరోజ్ ఖాన్, ఓ.ఎస్ దేవాచారి, ఆఫీస్ సిబ్బంది అన్వేష్, సంతోష్, కృష్ణమూర్తి, అరె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో రైతుల ఆందోళన

కొనుగోలు కేంద్రాల వద్ద రోజులు గడుపుతున్న రైతులు

చట్టం భీంగల్ : నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణ పరిధిలో రైతులు పంటలను అమ్ముకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. భీంగల్ మండలంలో నిర్వహించిన మీడియా సమావేశంలో దొనకంటి నర్సయ్య మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలకు వడ్లు తీసుకువచ్చిన రైతులు మండుటెండలో రోజులు తరబడి నిరీక్షించాల్సి వస్తోందని తెలిపారు. రైతులు తిండి, విశ్రాంతి మానుకుని కల్లాలు, కొనుగోలు కేంద్రాల వద్దే పడిగాపులు కాస్తున్నారని చెప్పారు. పంట పండించడానికి ఆరుగాలం కష్టపడ్డ రైతులు విక్రయం సమయంలో ఇలాంటి ఇబ్బందులు పడటం బాధాకరమని పేర్కొన్నారు. తేమ శాతం 16 ఉండాల్సిన చోట 12 శాతానికి తగ్గిందని కారణంగా చూపిస్తూ ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు నష్టపోతున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. జిల్లాలో నెల రోజులు గడిచినా పండించిన పంటలో కనీసం నాలుగో వంతు కూడా కొనుగోలు చేయలేదని ఆరోపించారు. కరోనా సమయంలో కూడా రైతులకు ఇబ్బందులు లేకుండా పంట కొనుగోలు చేసిన పరిస్థితులు గతంలో ఉన్నాయని గుర్తుచేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, ప్రతి గింజను కొనుగోలు చేసే వరకు బీఆర్ఎస్ రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చౌటుపల్లి రవి, శర్మ నాయక్, శివ నరసయ్య, గున్నాల భగత్, భోదిరే నరసయ్య, మల్లెల ప్రసాద్, నీలం రవి తదితర నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

రామగుండంలో సెన్సస్ 2027 స్వయం నమోదు పై అవగాహన సదస్సు నిర్వహణ



చట్టం రామగుండం : పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రామగుండం ఏరియా 1 పరిధిలోని ఉద్యోగులకు "సెన్సస్ 2027 - సెల్ఫ్ ఎన్యుమరేషన్" (జనగణన స్వయం నమోదు) ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు జీఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పర్సనల్ మేనేజర్ ఎం. రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాబోయే 2027 జనగణనలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వయం నమోదు విధానం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఉద్యోగులందరికీ ఈ విధానంపై అవగాహన కల్పించడం ఈ సమావేశం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. జనగణనలో భాగంగా ఈసారి ప్రజలు తమ ఇంటి నుంచే స్మార్ట్‌ఫోన్ లేదా కంప్యూటర్ ద్వారా అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లి కుటుంబ వివరాలను నమోదు చేసుకునే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది. మొబైల్ నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసి, OTP ద్వారా లాగిన్ అయి, కుటుంబ యజమాని వివరాలు నమోదు చేసిన అనంతరం రిఫరెన్స్ నంబర్ పొందవచ్చు. గణన అధికారి ఇంటికి వచ్చినప్పుడు ఆ నంబర్ చూపిస్తే సరిపోతుందని తెలిపారు. ఈ విధానం వల్ల సమయం ఆదా కావడంతో పాటు ప్రజలు తమకు అనుకూలమైన సమయంలో వివరాలు నమోదు చేసుకునే వీలుంటుంది. వ్యక్తిగత వివరాలు నేరుగా ప్రభుత్వానికి చేరడం వల్ల భద్రత పెరుగుతుందని, అలాగే పొరపాట్లు తగ్గే అవకాశముందని వివరించారు. పేపర్ రహిత జనగణన దిశగా ఇది కీలక అడుగుగా పేర్కొన్నారు. దేశాభివృద్ధికి ముఖ్యమైన జనగణన ప్రక్రియలో ఉద్యోగులందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిజిఎం ఎక్స్‌ప్లోరేషన్ రమేష్, టిటిసి మేనేజర్ అశోక్ రావు, ఫైనాన్స్ మేనేజర్ మోహన్ రావు, మాధవి, సీనియర్ లా ఆఫీసర్ అఫిన్ బేగం, డివైపియం వేణు, సీనియర్ పీవోలు శ్రావణ్ కుమార్, హనుమంతరావు, గనుల రక్షణ అధికారులు, సంక్షేమ అధికారులు, జీఎం కార్యాలయ విభాగాధిపతులు, మెడికల్, సివిల్, వర్క్‌షాప్, టిటిసి, సెక్యూరిటీ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

భవానిపూర్‌లో మమత ఓటమి.. సువేందు అధికారి చేతిలో పరాజయం



చట్టం ;పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం పోగొట్టుకున్న టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీకి మరో షాక్ తగిలింది. ఆమె ఎమ్మెల్యేగా పోటీ చేసిన భవానిపూర్‌లో ఓటమి పాలయ్యారు. ఇక్కడ బీజేపీ అగ్రనేత సువేందు అధికారి విజయం సాధించారు. ఇంకా కౌంటింగ్ కొనసాగుతున్నప్పటికీ, మొత్తం ఓట్లు, మెజారిటీ పరంగా చూస్తే భవానిపూర్‌లో మమత ఓటమి ఖాయం.ఇక్కడ మమత దాదాపు 15 వేల ఓట్ల తేడాతో ఓటమిపాలైనట్లు తెలుస్తోంది. పూర్తి ఫలితం ఇంకా వెలువడాల్సి ఉంది. మరోవైపు బెంగాల్‌లో పరాజయంపై మమత స్పందించారు. బీజేపీ 100కుపైగా సీట్లలో అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. బెంగాల్‌లో పని చేసింది ఎన్నికల సంఘం కాదని, బీజేపీ సంఘం అని మమత విమర్శించారు. తమ పార్టీ మళ్లీ పుంజుకుని తిరిగొస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో బీజేపీ 200 సీట్ల వరకు గెలుచుకుంది. మమతపై విజయం సాధించడంపై సువేందు అధికారి స్పందించారు. ఈ విజయం ఎంతో ప్రత్యేకమైందని, కీలకమైందని ఆయన వ్యాఖ్యానించారు. తనకు హిందువులు, సిక్కులు, బుద్ధిస్టులు, జైనులు అండగా నిలిచారని ఆయన అన్నారు. ఈ ఫలితాలతో బెంగాల్‌లో మమతా బెనర్జీ ఆధ్వర్యంలోని 15 ఏళ్ల పాలనకు తెరపడింది. అన్ని సీట్లకు సంబంధించిన పూర్తి ఫలితాలు ఇంకా వెలువడాల్సి ఉంది.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక
CHATTAM NEWS
నిజామాబాద్
మంగళవారం
5.05.2026

వరి కొనుగోళ్లు వేగవంతం చేయండి

అధికారులకు ప్రభుత్వ ఆదేశం

(చట్టం ప్రతినిధి కామారెడ్డి) అకాల వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలన్న సివిల్ సప్లైస్ మంత్రి ఉత్తమ్మీ పీసీల వద్ద 24 గంటల పర్యవేక్షణ, తార్పాలిన్లు సిద్ధం చేయాలని సూచన ప్రతిపక్షం ప్రతినిధి, కామారెడ్డి, మే 4: రాష్ట్ర వ్యాప్తంగా వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది.

వీడియో కాన్ఫరెన్స్:
సోమవారం రాష్ట్ర సివిల్ సప్లైస్ శాఖ మంత్రి, ఇన్‌చార్జ్ మంత్రులు, ప్రధాన కార్యదర్శి, సివిల్ సప్లైస్ కమిషనర్ అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వరి కొనుగోళ్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

అకాల వర్షా ల హెచ్చరిక:
రాబోయే ఐదు రోజుల పాటు అకాల, అనూహ్య వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అన్ని జిల్లా యంత్రాంగాలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. కొనుగోలు చేసిన వరి వర్షానికి తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ప్రభుత్వం జారీ చేసిన కీలక ఆదేశాలు:
కొనుగోలు చేసిన వరిని వెంటనే పీపీసీల నుంచి రైస్ మిల్లులు, గోదాములకు తరలించాలి. తగినన్ని తార్పాలిన్లు ఏర్పాటు చేసి అన్ని ధాన్యం నిల్వలను కప్పి ఉంచాలి. డన్నేజ్ ఏర్పాటు చేసి తేమ నేలకు తగలకుండా నిల్వ చేయాలి. కొనుగోలు కేంద్రాల్లో నీరు నిల్వ లేకుండా డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయాలి. వర్షాల సమయంలో పీపీసీల వద్ద 24 గంటల పర్యవేక్షణ ఉండాలి. అత్యవసర తరలింపుల కోసం సిబ్బంది, వాహనాలు సిద్ధంగా ఉంచాలి. రైస్ మిల్లర్లు, రవాణా సంస్థలతో సమన్వయం చేసుకొని తరలింపులో అంతరాయం రాకుండా చూడాలి. రైతులకు అవగాహన కల్పించి వరి కుప్పలను కప్పడం, చుట్టూ కాలువలు త్రవ్వడం ద్వారా పంటను రక్షించుకునేలా సూచించాలి. రైతుల ప్రయోజనాలను కాపాడుతూ అన్ని

జిల్లాల్లో సజావుగా వరి కొనుగోలు కొనసాగించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పునరుద్ఘాటించారు.

హాజరైన అధికారులు:
ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఆశిష్ సంగవాన్, అదనపు కలెక్టర్ విక్టర్, డీఆర్డీఓ సురేందర్, సివిల్ సప్లైస్ డీఎం వెంకటేష్, డీఎం శ్రీకాంత్, డీసీఓ రామ్మోహన్, వ్యవసాయ శాఖ ఏడీ మోహన్, మార్కెటింగ్ శాఖ ఏడీ రమ్య తదితరులు పాల్గొన్నారు.

కాషాయం దేశ గౌరవం!! కమలం దేశ ప్రతిష్ట

- **బీజేపీ జెండా ప్రజల అజెండా.. మోదీ నాయకత్వం భారత్ రక్షణ, ప్రజల సంక్షేమం**
- **3 రాష్ట్రాల్లో అఖండ మెజారిటీతో కమలం వికాసం**
- **బాణాసంచా, మిఠాయిలతో కార్యకర్తల సంబరాలు**
- **గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో హర్షధ్వానాలు.. బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి**

చట్టం రామగుండం : కాషాయం దేశ గౌరవానికి ప్రతీకగా, కమలం దేశ ప్రతిష్టకు నిదర్శనంగా నిలుస్తుందని, బీజేపీ జెండా ప్రజల అజెండాగా మారిందని బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి ఉత్సాహభరితంగా హర్షం వ్యక్తం చేశారు. నరేంద్ర మోదీ నాయకత్వం భారత్ రక్షణకు, ప్రజల సంక్షేమానికి దిశానిర్దేశం చేస్తోందని ఆమె కొనియాడారు. పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాలలో అఖండ మెజారిటీ సాధించిన నేపథ్యంలో సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తా సంబరాలతో కళకళలాడింది. బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున చేరుకుని బాణాసంచా కాల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు. మిఠాయిలు పంచిపెట్టి విజయోత్సవాన్ని ప్రజలతో పంచుకున్నారు. పార్టీ జెండాలు ఎగురవేస్తూ దేశభక్తి నినాదాలతో ప్రాంతం మార్మోగింది. కార్యకర్తల ఉత్సాహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలకు మరింత ఊపునిచ్చారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ, ఈ విజయాన్ని ప్రజల విశ్వాసానికి ప్రతీకగా భావిస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడుతున్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో మరింత సేవాభావంతో పని చేస్తామని హామీ ఇచ్చారు. దేశ అభివృద్ధి పథంలో బీజేపీ కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. సాధించిన విజయాన్ని ప్రజలకే అంకితం చేస్తున్నామని స్పష్టం చేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయోత్సవం స్థానికంగా రాజకీయ చైతన్యాన్ని పెంచింది. ప్రజలతో మమేకమవుతూ ముందుకు సాగుతామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం అనే ద్వంద లక్ష్యాలతో బీజేపీ ముందుకు సాగుతుందని చెప్పారు. నాయకత్వంపై ప్రజల నమ్మకం మరింత బలపడిందని అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా బీజేపీ ప్రభంజనం కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

వందేమాతరం పుట్టిన పవిత్ర భూమి ఇదే...
భారత్ మాతాకీ జై అనే నినాదంతో మార్మోగిన గడ్డ కూడా ఇదే...
అని సంధ్యారాణి పేర్కొంటూ, దేశభక్తి భావనను మరింతగా ఉద్ఘాటించారు.
మొత్తంగా గోదావరిఖని కేంద్రంగా విజయోత్సవం ఘనంగా జరిగింది. ప్రజలు కూడా నాయకులతో కలిసి విజయాన్ని ఆనందంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాండ్ల ధర్మపురి, సులువ లక్ష్మీనారాయణ, తడగొండ నరసయ్య మరియు మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ గుండబోయిన భూమయ్య, బోడకుంట సుభాష్, పాకాల నరసింహారెడ్డి,పంగ రవి,బియ్యాల మహేందర్,అందే రాజ్ కుమార్ చారి,పెండెం సత్యనారాయణ, గోగుల రమేష్, పరకాల మురళి గౌడ్, రేగొండ సంతోష్, జనగామ సాగర్, అమ్మ రాజు, కందుల సంతోష్ ,వీరబోయిన శ్రీనివాస్, తిప్పని స్వామి ,తిప్పని సురేష్, రాజు, జక్కుల ప్రవీణ్, పల్లాపు సంపూర్ణ, ఏల్పూరి సరిత రాజయ్య ,హనుమాన్ల వెంకటేష్ ,మీస వికాస్, సిలారపు కళ్యాణ్, విజయ్ గౌడ్, జక్కుల పద్మ, ఏల్పూరి గౌరీ శంకర్, సింగారం శ్రీకాంత్,అంకరి భరత్ ,బుంగ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో వెల్లువెత్తిన హిందూ ధర్మ సమ్మేళనం

చట్టం రామగుండం : పెద్దపల్లి జిల్లా రామగుండం మండలంలోని రామగుండం పట్టణం కాషాయ వర్ణంతో కళకళలాడింది. హిందూ ధర్మ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా స్థానిక జెన్‌కో డిటైప్ గ్రౌండ్‌లో ఆదివారం సాయంత్రం నిర్వహించిన హిందూ ధర్మ సమ్మేళనం అత్యంత వైభవంగా, విజయవంతంగా ముగిసింది.
హిందూ ధర్మ సమ్మేళన సమితి అధ్యక్షుడు తూండ్ల శ్రీనివాస్ పటేల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ భారీ బహిరంగ సభకు వేలాదిగా భక్తులు, హిందూ బంధువులు తరలివచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విష్ణు సేవానంద గిరి స్వామికి అంబేద్కర్ చౌక్ వద్ద ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి సభా ప్రాంగణం వరకు నిర్వహించిన భారీ ఊరేగింపు భక్తి పారవశ్యంతో సాగింది. మహిళల కోలాటాలు, మంగళ వాయిద్యాలు, జై శ్రీరామ్ నినాదాలతో పట్టణం మార్మోగింది. సభా ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం భారత మాత, ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వందేమాతరం గీతంతో కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా ఆర్‌ఎస్‌ఎస్ విభాగం సంపర్క ప్రముఖ్ కుమ్మరికుంట సుధాకర్ ప్రధాన వక్తగా పాల్గొని హిందూ ధర్మ పరిరక్షణ, సమాజ ఐక్యత ప్రాముఖ్యతను వివరించారు. వాహిని జిల్లా కన్వీనర్ కోట తిరుమల మాట్లాడుతూ మహిళలు ధర్మ మార్గంలో నడుస్తూ భావితరాలకు సంస్కృతి అందించాలని పిలుపునిచ్చారు. విష్ణు సేవానంద గిరి స్వామి ప్రసంగిస్తూ తల్లిదండ్రులు పిల్లలకు ఆస్తులతో పాటు సంస్కారాన్ని కూడా అందించాలని సూచించారు. భగవద్గీతలోని బోధనలు ఆచరిస్తే సమాజంలో గౌరవం పెరుగుతుందని తెలిపారు. ధర్మాన్ని ఆచరించిన కారణంగానే శ్రీరాముడు యుగయుగాల పాటు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం పిల్లల పుట్టినరోజు సందర్భంగా ఒక మొక్క నాటాలని సూచించారు. వక్తల ప్రసంగాల అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆధ్యాత్మిక గీతాలు, భక్తి నృత్యాలు సభికుల్లో ఉత్సాహాన్ని నింపాయి. కార్యక్రమం చివరలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమ్మేళన కమిటీ సభ్యులు, ధార్మిక సంస్థల ప్రతినిధులు, యువకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కలెక్టర్ ను కలిసిన మున్సిపల్ కమిషనర్

- **జిల్లా ఎస్పీని కలిసిన డి.ఎస్.పి**
- **కామారెడ్డి, ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్లు, డీఎస్పీ, సీఐలుగా నూతన అధికారులు..**
- **కామారెడ్డి జిల్లాలో పలువురు అధికారుల బాధ్యతల స్వీకరణ**

(చట్టం ప్రతినిధి కామారెడ్డి) : జిల్లాలో పలువురు అధికారులు సోమవారం నూతన బాధ్యతలు స్వీకరించారు. బదిలీలపై వచ్చిన అధికారులు జిల్లా కలెక్టర్, ఎస్పీలను మర్యాదపూర్వకంగా కలిశారు.

మున్సిపల్ కమిషనర్ల బాధ్యతలు:
1. కామారెడ్డి మున్సిపల్ కమిషనర్‌గా టి. పర్వతాలు: శంషాబాద్ ఏఎంసీగా విధులు నిర్వహించి బదిలీపై వచ్చిన టి. పర్వతాలు సోమవారం కామారెడ్డి మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను కలిసి పూల మొక్కను అందజేశారు.
2. ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్‌గా జగ్జీవన్: నారాయణఖేడ్ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసి బదిలీపై వచ్చిన జగ్జీవన్ ఎల్లారెడ్డి మున్సిపాలిటీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు.

పోలీస్ శాఖలో నూతన నియామకాలు:
1. కామారెడ్డి డీఎస్పీగా యస్. మధుసూదన్: కామారెడ్డి డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గా యస్. మధుసూదన్ ఈరోజు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతల అనంతరం జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్రను కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.
2. భిక్నూర్ సీఐగా జె. నరేష్ కుమార్: భిక్నూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా జె. నరేష్ కుమార్ ఈరోజు బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్రను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారులకు జిల్లా ఉన్నతాధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ బాధితులకు అండగా ఎమ్మెల్యే కాటిపల్లి

- **కాలిపోయిన దుకాణాలను పరిశీలించిన ఎమ్మెల్యే**
- **22 మంది వ్యాపారులకు ప్రభుత్వ సాయం అందిస్తామని హామీ**

(చట్టం ప్రతినిధి కామారెడ్డి) కామారెడ్డి: పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద నిన్న రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా కాలిపోయిన పూల, పండ్ల దుకాణాలను కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి నేడు కౌన్సిలర్ల బృందంతో కలిసి పరిశీలించారు.

బాధితులకు భరోసా:
ఈ సందర్భంగా వ్యాపారస్తులతో మాట్లాడిన ఎమ్మెల్యే, "విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల దుకాణాలు కాలిపోవడం దురదృష్టకరం. వ్యాపార సామాగ్రి, దుకాణాల నిర్మాణం పూర్తిగా నష్టపోయారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత వ్యాపారులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

తక్షణ చర్యలు:
1. కాలిపోయిన 22 దుకాణాల యజమానుల పూర్తి వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు.
2. ప్రభుత్వం తరపున వీలైనంత త్వరగా ఐరన్ షెడ్ల నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
3. అప్పటివరకు కాలిపోయిన వస్తువులను తొలగించి స్థలాన్ని చదును చేయాలని సూచించారు.

పరిహారం కోసం కృషి:
"నష్టపోయిన వ్యాపారులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పరిహారం అందేలా తన వంతు కృషి చేస్తాను" అని ఎమ్మెల్యే కాటిపల్లి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, బాధిత వ్యాపారులు పాల్గొన్నారు.

నేటి నుంచి మెగా రైతు మేళా

- **హనుమకొండలోని ఆర్ట్స్ కళాశాలలో మూడు రోజులపాటు ఉత్సవాలు**
- **ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా మెగా రైతు మేళాలో పాల్గొననున్న రైతులు**
- **మెగా రైతు మేళాను ప్రారంభించనున్న రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పాల్గొననున్న ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు**
- **ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ భాషా**

చట్టం/హనుమకొండ; హనుమకొండ లోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో మూడు రోజులపాటు జరిగే మెగా రైతు మేళాకు అన్ని ఏర్పాట్లు సిద్ధమయ్యాయి. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు ఉత్సవాల లో భాగంగా ఈనెల 5, 6, 7 తేదీల్లో వరంగల్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి మెగా రైతు మేళాను హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాటు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించిన రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు సంక్షేమ పథకాలు, పంటల సాగుకు వ్యవసాయ శాఖ అధికారులు ప్రొఫెసర్లు శాస్త్రవేత్తలు ఈ ఉత్సవంలో పాల్గొని రైతులకు వివరించనున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి నిర్వహిస్తున్న ఈ మెగా రైతు మేళాను రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో పాటు ఇతర మంత్రులు, ఉమ్మడి జిల్లాకు సంబంధించిన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు. మంగళవారం ఉదయం 10:30 గంటలకు ఉమ్మడి వరంగల్ జిల్లా మెగా రైతు మేళాను ప్రారంభించనున్నారు. హనుమకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న ఈ మెగా రైతు మేళా రైతుల ఉత్సవానికి వేదికను సిద్ధం చేశారు, రైతులు కూర్చునే విధంగా టెంట్లు, కుర్చీలు, ఫ్యాన్లను ఏర్పాటు చేశారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను, పరికరాలను గురించి తెలియజేసే విధంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు, అధికారులు రైతులకు అవగాహన కల్పించేందుకు సమరం 150 స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. డిజిటల్ నిదానం ద్వారా రైతులకు అవగాహన కల్పించనున్నారు. మెగా రైతు మేళాను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు.

ఏర్పాట్లను పరిశీలించిన ఐఏఎస్ అధికారులు
ఆర్ట్స్ కళాశాల వేదికగా మూడు రోజులపాటు నిర్వహిస్తున్న మెగా రైతు మేళా ఏర్పాట్లను రాష్ట్ర ఉద్యాన శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాషా, హాకా మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సోమవారం పరిశీలించారు. సభా వేదిక, టెంట్లు, కుర్చీలు, స్టాల్స్, భోజన సదుపాయాలు, వీఐపీ వాహనాలు, రైతులు వచ్చే వాహనాల పార్కింగ్ స్థలాలు, తదితర ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖల అధికారులతో వారు పరిశీలించారు. భద్రత వంటి అంశాలను పోలీస్ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా షేక్ యాస్మిన్ భాషా, చంద్రశేఖర్ రెడ్డి, కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ రవి, ట్రాఫిక్ అదనపు డిసిపి ప్రభాకర్ రావు ఏర్పాట్లపై అక్కడే ఉండి అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు. మెగా రైతు మేళా ఏర్పాట్లు, నిర్వహణ లో ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా ఉండాలని అధికారులకు సూచించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన రైతులు, శాస్త్రవేత్తలు, అధికారులు మరియు సంబంధిత వర్గాలు ఈ మేళాలో పాల్గొంటారు. వ్యవసాయ రంగంలో సాధించిన పురోగతిని ప్రదర్శించడం, ఉత్తమ సాగు పద్ధతులను రైతులకు చేరవేయడం, పరస్పర సహకారాన్ని పెంపొందించడం ఈ మేళా ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. ఈ మెగా రైతు మేళాలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం (PJTAU), శ్రీ కొండలక్ష్మణ్ తెలంగాణ ఉద్యానవన విశ్వవిద్యాలయం (SKLTGHU), పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ విశ్వవిద్యాలయం (PVNRTVU) తదితర సంస్థల సహకారంతో సాంకేతిక సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మూడురోజులపాటు కొనసాగే ఈ మహోత్సవం రైతులకు జ్ఞానం, సాంకేతికత, నూతన అవకాశాలను అందించి వారి జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావాలని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రైతుల ద్వారా దాదాపు 150 స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ మెగా రైతు మేళా రైతులకు తమ ఉత్పత్తులు, నైపుణ్యాలను ప్రదర్శించుకునే అరుదైన వేదికగా నిలవనుంది. ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, కొత్త పద్ధతులను తెలుసుకుని, తమ వ్యవసాయాన్ని మరింత మెరుగుపరుచుకునే దిశగా ముందుకు సాగాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి అనసూయ, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఎండి వాజిద్ అలీ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

కేరళలో జుక్కల్ సత్తా.. అడూర్‌లో కాంగ్రెస్ జెండా ఎగరేసిన కాంతన్న



చట్టం జుక్కల్; కేరళ రాష్ట్రంలోని అడూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతరావు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి అడ్వకేట్ సి.వి.శాంత కుమార్ 10,300 పైచిలుకు మెజారిటీతో విజయం సాధించడం ప్రజాస్వామ్య విలువలకు, అభివృద్ధి రాజకీయాలకు ప్రజలు ఇచ్చిన గౌరవమని పేర్కొన్నారు. ప్రతికూల పరిస్థితుల్లో పార్టీ అధిష్టానం పిలుపు మేరకు అడూర్ నియోజకవర్గానికి వెళ్లిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు నెల రోజుల పాటు అక్కడే మకాం వేసి పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ ఎన్నికల వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేశారు. గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజలతో మమేకమై కాంగ్రెస్ పార్టీ హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారు. అడూర్ నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు, యూత్ మరియు మహిళా శ్రేణులు ఇచ్చిన అపూర్వమైన సహకారంతోనే ఈ విజయం సాధ్యమైందని ఎమ్మెల్యే తెలిపారు. జుక్కల్ ప్రజల తరపున అడూర్ ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. "తెలంగాణ – కేరళ ప్రజల మధ్య ఉన్న ప్రేమాభిమానాలకు ఈ విజయం నిదర్శనం" అని పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ కోసం ఎక్కడ అవసరం వచ్చినా పని చేయడానికి సిద్ధంగా ఉంటానని తోట లక్ష్మీకాంతరావు స్పష్టం చేశారు. అడూర్ విజయంలో ఆయన చూపిన అంకితభావం, కష్టపడి పనిచేసిన తీరు పట్ల పార్టీ వర్గాలు ప్రత్యేకంగా అభినందిస్తున్నాయి. "కాంతన్న పట్టింది బంగారమే" అంటూ జుక్కల్ మరియు అడూర్ కాంగ్రెస్ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా జుక్కల్ పేరు మారుమోగేలా చేసిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావుకు భవిష్యత్తులో పార్టీ అధిష్టానం మరింత కీలక బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది మొత్తానికి కేరళలో కాంగ్రెస్ జెండా ఎగరేయడంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు చేసిన కృషి విశేషమని కాంగ్రెస్ నాయకులు కొనియాడుతున్నారు.

బీజేపీ త్రివిజయం...బాన్సువాడలో ఘన సంబరాలు

చట్టం న్యూస్ బీర్కూర్ (బాన్సువాడ) : బాన్సువాడ పట్టణంలో దేశవ్యాప్తంగా జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మూడు రాష్ట్రాలను కైవసం చేసుకున్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ) విజయోత్సాహం బాన్సువాడ పట్టణంలో స్పష్టంగా కనిపించింది. ఈ విజయాన్ని పురస్కరించుకుని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. టపాకాయలు కాల్చి, స్వీట్లు పంచుకుంటూ ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు కోణాల గంగారెడ్డి మాట్లాడుతూ, పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని డబుల్ ఇంజిన్ ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం వ్యక్తం చేయడం దేశ రాజకీయాల్లో కొత్త మార్పుకు నాంది పలికిందని తెలిపారు. బీజేపీ వ్యవస్థాపకుల్లో ఒకరైన డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ జన్మించిన నేలైన పశ్చిమ బెంగాల్‌లోనే పార్టీ ఎదుగుదల సాధించడం విశేషమని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాల కోసం ఎన్నో కష్టాలు ఎదుర్కొన్న కార్యకర్తల త్యాగాల ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని అన్నారు. అలాగే అస్సాం, పుదుచ్చేరిలో కూడా బీజేపీపై ప్రజలు మరోసారి విశ్వాసం ఉంచారని, అభివృద్ధి మరియు సుస్థిర పాలనకు ఇది నిదర్శనమని గంగారెడ్డి తెలిపారు. భవిష్యత్తులో దేశవ్యాప్తంగా జాతీయవాదం, సనాతన ధర్మరక్షణ, అభివృద్ధి అంశాలపై ప్రభుత్వాలు ఏర్పడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు.రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చిదుర సాయిలు, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ గజ్జల మహేష్, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉమేష్, కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, నాయకులు లక్ష్మీనారాయణ, చీకట రాజు, చంద్రశేఖర్ గౌడ్, వెంకట్, పాశం భాస్కర్ రెడ్డి, శ్రీకాంత్, రాజాసింగ్, లక్ష్మణ్, గంగారం, ప్రదీప్, మహేందర్, సచిన్, శంకర్, పురుషోత్తం, పద్మ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి బీజేపీ కౌన్సిలర్.. సాదరంగా ఆహ్వానించిన కేటీఆర్..!

చట్టం ; బీజేపీ కౌన్సిలర్ బోలగం వైష్ణవి నాగరాజు, పలువురు కార్యకర్తలు కేటీఆర్(KTR) సమక్షంలో గులాబీ పార్టీలో చేరారు. సోమవారం తెలంగాణ భవన్‌లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్ల ఆత్మీయ సత్కారం కార్యక్రమంలో వీరిని కేటీఆర్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు.కేసీఆర్ సీఎం కాక ముందు.. కేసీఆర్ సీఎం అయ్యాక భూముల ధరలు ఎలా ఉన్నాయి? మరి.. కాంగ్రెస్ హయాంలో భూముల ధరలు ఎలా ఉన్నాయి? అని ప్రశ్నించిన కేటీఆర్.. హామీల అమలులో రేవంత్ రెడ్డి సర్కార్ వైఫల్యాన్ని కడిగిపారేశారు. 'కేసీఆర్ ముఖ్యమంత్రి కాకముందు 10వ వార్డులో ధర ఎంత ఉండే? కేసీఆర్ సీఎం అయ్యాక ఎంత అయిందో మీకు తెలుసు. ఇప్పుడు కాంగ్రెస్ వచ్చాక భూముల ధరలు ఎంత ఉన్నాయో మీరు చూస్తున్నారు. కాంగ్రెస్ బోగస్ హామీలతో అధికారంలోకి వచ్చి హామీలను అమలు చేయలేదు. 3 నెలల్లో అమలు చేస్తామన్న హామీలను 30 నెలలు అవుతున్నా అమలు చేయలేదు. తెలంగాణ సమాజాన్ని మోసం చేసిన నిన్ను ఇప్పుడు ఏమనాలి రేవంత్ రెడ్డి?' అని కేటీఆర్ నిలదీశారు.కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో మిడ్ మానేరు రిజర్వాయర్, మల్కాపేట రిజర్వాయర్‌లో నీరు తెచ్చి ఇక్కడ భూగర్భ జలాలను పెంచిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. 'కేసీఆర్ ఉన్నప్పుడు అన్ని పథకాలు సక్రమంగా అమలు చేశాం. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం తీరుతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మోసపోతే గోసపడుతాం అని ఆనాడే కేసీఆర్ చెప్పారు. కేసీఆర్ చెప్పినట్టే అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం మోసం చేసింది. అందరూ ఒక్కటే పని పెట్టుకున్నారు.. దోచుకో దాచుకో అన్నట్టు ఉంది ప్రస్తుతం.రానున్న రోజుల్లో కేసీఆర్ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చేందుకు ప్రజలందరూ కంకణ బద్ధలు కావాలి. నెలకు రెండున్నర వేలు ఇవ్వడం చేతగాని సీఎం.. కోటీ మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాడట. ఇది నమ్మొచ్చా' అని రేవంత్‌పై మండిపడిన కేటీఆర్ ఈ సందర్భంగా పోచమ్మ గుడికి సహాయం చేస్తానని, మల్కాపేట రిజర్వాయర్ నుండి నీటిని 10వ వార్డుకు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

Printed, Published and Owned by SIRIGADA PRASAD and Printed at INDUR OFFSET PRINTERS, Opposite Cheer Hanuman Temple, Weekly Bazar, Nizamabad District,Telangana 503001., and Published at: H.No. 3-3-486/2, Gayathrinagar, Varni road, Nizamabad District, Telangana - 503001.,Editor: SIRIGADA PRASAD. RNI.No. TELTEL/2010/32350. Cell ;9948884497. prasadsirigada27@gmail.com